WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 02 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 60
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మల్టీప్లెక్స్‌లకు ఊరట

### 16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి..

### తదుపరి విచారణ 17కు విచారణ

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు

మిగతా 2 లో..



## శరవేగంగా బుల్లెట్ ట్రైన్ పనులు

### ఆనంద్‌లో పనులు పరిశీలించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,మార్చి1(సాక్ష్యం): బుల్లెట్ రైలు సహా, అహ్మదాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణ అన్నారు. శనివారం గుజరాత్‌లోని ఆనంద్‌లో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులను అధికారులతో కలిసి సమీక్షించిన ఆయన.. నిర్మాణ పనులు వేగంగా

మిగతా 2 లో..



# ఉక్కుపాదమే..

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక

### అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం

మిగతా 2 లో..

## కొచ్చికి దీటుగా మామునూరు ఎయిర్ పోర్ట్

### సాధ్యమైనంత త్వరగా భూసేకరణ

- వీలయినంత త్వరగా డిజైనింగ్ పూర్తి
- వరంగల్ నగరానికి తలమానికంగా నిర్మాణం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): వరంగల్ లోని మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం భూమికి సేకరించి ఇస్తే, పనులు ప్రారంభం అవుతాయి. మామునూరు ఎయిర్ పోర్టు సంబంధించి జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం రాత్రి సమీక్ష నిర్వహించారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణ, పెండింగ్ పనులకు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎయిర్ పోర్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూసేకరణ పూర్తిచేసి

మిగతా 2 లో..

## ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ

- ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్
- ప్రక్రియ పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా
- ఐటీఐలు లేనిచోట ఏటీసీల ఏర్పాటు
- కార్మిక శాఖపై తెలంగాణ సీఎం సమీక్ష

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసే ప్రక్రియ పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. కార్మిక శాఖపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

మిగతా 2 లో..

## మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

- పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ
- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి
- మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు
- 8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందించబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మిగతా 2 లో..

# ఖనిజాల డీల్‌కు ఉక్రెయిన్ సిద్ధం

## మా భద్రతకు అమెరికా హామీ ఇవ్వాలి

- ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచినందుకు థాంక్యూ
- పుతిన్ 25సార్లు సీజ్‌ఫైర్ ఉల్లంఘించారు
- భద్రత లేని కాల్పులు విరమణ ఒప్పందం ప్రమాదకరం
- మా కంటే శాంతిని కోరుకునేవారు లేరు
- ఉక్రెయిన్‌కు సాయం అందించండి
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడి
- ఓవల్ ఆఫీస్‌లో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ
- ట్రంప్‌తో జెలెన్‌స్కీ మాటలయుద్ధం
- జెలెన్ స్కీ తీరుతో విసిగిపోయిన ట్రంప్



న్యూఢిల్లీ,మార్చి1(సాక్ష్యం): ఖనిజాల తవ్వకం ఒప్పందంపై సంతకం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. అయితే, అమెరికా తమ భద్రతకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాటలయుద్ధం అనంతరం ఎక్స్ వేదికగా జెలెన్‌స్కీ స్పందించారు. ఇంతవరకూ ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచినందుకు థాంక్యూ అమెరికా అని చెప్పారు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా హామీ ఇస్తే ఖనిజాల తవ్వకం ఒప్పందానికి సిద్ధమని పునరుద్ఘాటించారు. భద్రత లేని కాల్పులు విరమణ ఒప్పందం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యాతో యుద్ధం ముగించాలని ట్రంప్ కోరుకుంటున్నారని అయితే, తమ కంటే శాంతిని కోరుకునేవారు లేరని జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం

మిగతా 3 లో..

## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

- 8 నుంచి రవాణాకు అనుమతులు
- ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,మార్చి1(సాక్ష్యం): గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష

మిగతా 3 లో..



# సజీవసమాధి..

## మట్టి దిబ్బకింద నలుగురు.. టన్నెల్ బోర్ కింద మరో నలుగురు!

### ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది మృతి

భౌతికకాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి

సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి




దోమలపెంట,మార్చి1(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్

- పార్టీ నియమాలు పాటించనందుకు పార్టీ నుంచి సస్పెండ్
- ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి
- ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ

మిగతా 2 లో..

## విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

### రంగారెడ్డి జిల్లాకు అన్యాయం మాత్రం చేయొద్దు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో సగం జనాభా.. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారని తెలిపారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేడన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదు అనుకుంటే.. తన

మిగతా 2 లో..

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

### 11న ముగియనున్న ఉత్సవాలు



యాదగిరిగుట్ట,మార్చి1(సాక్ష్యం): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ

మిగతా 3 లో..

## రేంవత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
- అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కిషన్‌రెడ్డి ఘాటు విమర్శలు



హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు..

మిగతా 3 లో..

## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

### మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు
- ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై దాడిచేయడమా..?
- బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులుడం హేయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు



మిగతా 3 లో..

# సంపాదకీయం

## అశాస్త్రీయ విభజన.. కేంద్రం చోద్యం !

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళ్లల్లో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్ల నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించుకోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళికులు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొచ్చి సాగు–తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుంటున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయాలు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచాయతీ తప్పడం లేదు. 66:34 నిష్పత్తితో 512–299 టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ–తెలంగాణలు పంచు కోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం.ఇటీవల నెలరోజుల వ్యవధిలో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది కెఆర్ఎంబి. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్లపాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

## విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

స్థానంలో ఎవరిని గెలిపించమంటే వాళ్లను గెలిపిస్తానని ప్రకటించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లు అని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి.. కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టడం సరైంది కాదని హితవు పలికారు. కనీసం పదేండ్లు కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే రాజీనామా చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఉండాలని చెప్పారు. సామాజిక సమీకరణాలు అడ్డొస్తే తాను రాజీనామా చేసి.. ఎవరినైనా గెలిపిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేయొద్దని కోరారు. పార్టీలోకి ఎవరైనా వస్తే గౌరవం ఇవ్వాలని.. పదవులు కాదన్నారు.





# ఉక్కుపాదమే..

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు.

హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

## కొచ్చికి దీటుగా మామునూరు ఎయిర్ పోర్ట్

మొదటిపేజీ తరువాయి..

వీలయినంత త్వరగా డిజైనింగ్ కు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేరళలోని కొచ్చి విమానాశ్రయం తరహాలో వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. ఎయిర్ పోర్టు వద్ద నిత్యం యాక్టివిటీ ఉండేలా డిజైన్ చేయాలన్నారు. విమాన రాకపోకలతో పాటు ఇతర యాక్టివిటీస్ ఉండేలా, వరంగల్ నగరానికి తలమానికంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం ఉండేలా చూడాలని



సూచించారు. ఎప్పటికప్పుడు సమీక్షలు చేసి, ప్రతినెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టుపై సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది. మహిళలపై వరాలు కురిపించనున్నది. మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభించనున్నది. మొదటి విడతలో 50 బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నది. 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన చేయనున్నారు. ధీరా మహిళా శక్తి 2025 విడుదల చేయనుంది ప్రభుత్వం. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల భర్తీకి సంబంధించి నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నారు. మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఎ÷–లాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ

మొదటిపేజీ తరువాయి..

ఐటీఐలు లేనిచోట ఏటీసీలను ఏర్పాటు



చేయాలి, ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ ఉండాల్సిందే అన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఐటీఐలన్నింటినీ ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలన్నారు. ఏటీసీలలో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. సిబ్బంది నియామకంపై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులు అందించేందుకు ప్రభుత్వంగా సిద్ధంగా ఉందన్నారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ పై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ విషయంలో పూర్తి స్థాయి అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీజేపీకి కులగణనపై మాట్లాడే హకకు లేదు

### రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం

హైదరాబాద్,మార్చి 1(సాక్ష్యం): బీజేపీకి కుల గణన మీద మాట్లాడే హక్కే లేదు.. సుప్రీం కోర్టులో బీసీ కుల గణనకు వ్యతిరేకం అని బీజేపీ అఫిడవిట్ ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తెలంగాణలో 13 రోజుల పాటు కులగణన రీ సర్వేలో కూడా ఆశించిన సంఖ్యలో కుటుంబాలు తమ వివరాలు నమోదు చేసుకోలేదు. మొదటిసారి నిర్వహించిన కుల గణన సర్వేలో 3.56 లక్షల కుటుంబాలు వివరాలు నమోదుచేసుకోకుండా మిగిలిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెండో విడత కుల గణనకు తక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. ఇది మమ్మల్ని తక్కువ చేసి చూపారు అనే వాళ్లకు సమాధానమని పేర్కొన్నారు. సర్వే రిజెక్ట్ చేసిన వాళ్ళ కోసం అవకాశం ఇచ్చామని మంత్రి



చెప్పారు. బీసీ మేధావులు, సంఘాలు కోరిక మేరకు మళ్ళీ అవకాశం ఇచ్చామన్నారు. మరోవైపు.. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లకు పోస్టులో దరఖాస్తు ఫారం పంపినా దరఖాస్తు చేసుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాళ్ళు జనాభా లెక్కల్లో లేనట్టే.. సర్వేలో పాల్గొనని వాళ్లకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. సాయంత్రం వరకు సర్వే పూర్తి వివరాలు వస్తాయన్నారు. కొందరు అధికారులు ఇండ్లలోకి రానివ్వలేదు.. వారిపై కుక్కలు కూడా వదిలారు.. వీడియోలు బయట పెడతామని పేర్కొన్నారు. బీజేపీ పొత్తున్న ఏపీలో కూడా మైనార్టీ రిజర్వేషన్ అమలులో ఉంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. త్వరలోనే 42 శాతం రిజర్వేషన్ చట్టం.. కేంద్రంలో బాధ్యత తీసుకుని బీజేపీ నేతలు సహకరించాలని తెలిపారు. 18 జిల్లాలో వంద శాతం సర్వే పూర్తి అయిందని.. సర్వేని తప్పు పట్టిన వాళ్ళు కూడా సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. నమోదు చేసుకొని వారు జనాభా లెక్కల్లో లేరు.. వాళ్లకు అడిగే హక్కు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మల్టీప్లెక్స్‌లకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.

## శరవేగంగా బుల్లెట్ ట్రైన్ పనులు

మొదటిపేజీ తరువాయి..

చేపడుతున్న కార్మికులను ప్రశంసించారు. 360 కిలోమీటర్ల మేర ప్రాజెక్ట్ పూర్తయ్యిందన్న ఆయన.. బుల్లెట్ ట్రైన్ ఎప్పుడు పట్టాలెక్కనుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ముంబయి- అహ్మదాబాద్ బు÷-లలెట్ రైలు ప్రాజెక్ట్ కోసం నిర్మిస్తున్న 200 మీటర్ల పొడవైన స్టీల్ వంతెనను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ బ్రిడ్జ్ బరువు 1100 టన్నులకు పైగా బరువు ఉంటుందని తెలిపారు. టాటా, జేఎస్‌డబ్ల్యూ, సెయిల్ వంటి ప్రముఖ తయారీదారుల నుంచి ఉక్కును సేకరించి ఈ అధిక నాణ్యత గత సామగ్రిని ప్రాజెక్ట్ కోసం వినియోగించినట్లు ఆయన తెలిపారు. ఈ వంతెన కోసం పని చేస్తున్న శ్రామికులు, ఇంజనీర్లు గతంలో చీనాబ్, అజీ బ్రిడ్జ్ నిర్మాణంలో పనిచేశారని తెలిపారు. ఉద్ధవ్ ఠాక్రే హయాంలో ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఎటువంటి సహకారం అందలేదన్న ఆయన.. ప్రస్తుతం ఉన్న దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఉద్ధవ్ ప్రభుత్వం వల్ల ఈ ప్రాజెక్ట్ రెండున్నరేళ్లు ఆలస్యం అయ్యిందన్నారు. బు÷-లలెట్ ప్రాజెక్ట్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్

మొదటిపేజీ తరువాయి..

అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

## ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

### 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్

న్యూఢిల్లీ,మార్చి1(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీ లో కాలుష్య నివారణకు చ ర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

## 5 నుంచి ఇంటర్ పరీక్షలు

### డిజిటల్ వాచీలు బ్యాన్
### విద్యాశాఖ కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): ఇదంతా హైటెక్ యుగం టెక్నాలజీ చేతిలో ఉంటే ఏదైనా చేయొచ్చు. అయితే టెక్నాలజీని మంచికి ఎంతగా వాడుతున్నారో చెడుకు కూడా అంతే సమానంగా, ఇంకో మాట చెప్పాలంటే ఓ మెట్టు ఎక్కువే వాడుతున్నారు. అయితే హైటెక్ కాపీయింగ్ అనేది ఈమధ్య మరీ పెరిగిపోయింది. పరికరాలతో కాపీయింగ్ సులువుగా చేసేస్తున్నారు. అసలు టెక్నాలజీ ఉపయోగించి ఆ కాపీయింగ్ ఎలా చేస్తున్నారో కనిపెట్టడం కూడా అంత సులువు కాదు. అందుకే పరీక్షల సమయం దగ్గర పడుతున్నప్పుడు, ఇటు పరీక్షలు నిర్వహించే వారికి, తల్లిదండ్రులకు కాపీయింగ్ పై పెద్ద టెన్షన్ ఏర్పడుతుంది. ఇప్పుడు ఇంటర్ ఎగ్జామ్స్ కి టైం దగ్గర పడుతుంది. విద్యార్థులందరూ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. మార్చి ఐదు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు బోర్డ్ అని ఏర్పాట్లు చేసింది. అయితే ప్రభుత్వం కూడా పరీక్షలపై సమీక్ష నిర్వహించింది. సాధారణంగా పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ వాచీలు ఇవన్నీ పూర్తిగా బ్యాన్ చేశారు. ఇది ఎప్పటినుంచో అమల్లో ఉన్న అంశం. అయితే అన్ లాగ్ వాచ్ లు అదే మామూలు గడియారాలు చేతికి ధరించి ఎగ్జామ్స్ కు వెళ్ళవచ్చు అనేది గత సంవత్సరం వరకు ఉన్న నిబంధన. కానీ, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోవడంతో ఎవరు ఎక్కడ ఎలా టెక్నాలజీతో కాపీకి పాల్పడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉండటంతో అనలాగ్ వాచ్ లను కూడా ఎగ్జామ్ హాల్ లోకి అనుమతించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ సిఎస్ శాంతి కుమారి పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా గతంలో ఇంటర్ విద్యార్థులకు చేతికి అనలాగ్ వాచ్ లను అనుమతించేవారు. ఇకనుంచి అవి కూడా బ్యాన్ చేయాలని సిఎస్ అధికారులకు సూచించారు. దీంతో మార్చి 5 నుంచి జరిగే ఇంటర్ ఎగ్జామ్స్‌కి చేతికి ఎటువంటి గడియారం పెట్టుకున్న పరీక్ష హాల్లోకి అనుమతించరు. అయితే మూడు గంటల పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు టైం చూసుకుంటూ దాని అనుగుణంగా ఎగ్జామ్ రాస్తుంటారు. అందుకోసమే విద్యార్థులకు సమయం తెలిసే విధంగా ప్రతి 30 నిమిషాలకు ఒకసారి అలారం మోగించాలని దాంతోపాటు ఇన్విజిలేటర్లు కూడా ప్రతి అరగంటకి టైం చెబుతూ ఇప్పటివరకు ఎంత టైం గడిచిపోయింది.. ఇంకా ఎంత సమయం మిగిలి ఉంది.. అనేది విద్యార్థులకు చెప్పబోతున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్ పోస్ట్ ఏర్పాటు

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీపీ అవినాష్ మహంతి, ఎయిర్‌పోర్ట్ సీఈఓ ప్రదీప్ ఫనికర్, సీఐఎస్‌ఎఫ్‌డీజి మొహంక్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలోని ప్రయాణికుల కోసం నూతనంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్.. శంషాబాద్ గ్రామంలో ఉండడంతో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులు ఫిర్యాదు చేయడానికి ఇబ్బందిగా మారిందని.. జీఎంఆర్ వారి సహకారంతో నూతన ఔట్ పోస్ట్ ప్రారంభించినట్లు సీపీ అవినాష్ మహంతి తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కూడా జనాభా పెరిగిందని వారికోసం శంషాబాద్ గ్రామంలో ఉన్న శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని.. కేవలం ఎయిర్ పోర్ట్ ప్రయాణికుల కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ తెలిపారు.

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సిఎం

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రజల వద్ద రూ.6400కోట్ల విలువైన 2వేల నోట్లు

### మరోమారు మార్చుకునే అవకాశం ఇచ్చిన ఆర్‌బీఐ

న్యూఢిల్లీ,మార్చి1(సాక్ష్యం): దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించు కుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌ఐబీ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్తీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాందూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వరకు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.




## రేంవత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు



మొదటిపేజీ తరువాయి..

అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్‌ఆర్‌ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బ్జడెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్తుందా అని అన్నారు. నియోజక వర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.

## ఖనిజాల డీల్‌కు ఉక్రెయిన్ సిద్ధం



మొదటిపేజీ తరువాయి..

పనిచేయదని పదేళ్లలో దాన్ని ఆయన 25సార్లు ఉల్లఘించారని ఆరోపించారు. రష్యాపై తమ వైఖరిలో మార్పులేదని జెలెన్‌స్కీ తేల్చిచెప్పారు. ఉక్రెయిన్ శాంతి కోరుకుంటుందని అది న్యాయబద్ధంగా, శాశ్వతంగా ఉండాలన్నారు. అమెరికా మద్దతు లేకుండా రష్యాను ఎదుర్కొవటం తమకు కష్టమే అని ఉక్రెయిన్ ంటుందని వెల్లడించారు.అమెరికా మద్దతు లేకుండా రష్యాను ఎదుర్కొవడం కష్టమే కానీ తాము తమ సంకల్పం, తమ స్వేచ్ఛ, ప్రజల ప్రాణాలను కోల్పోలేమని చెప్పారు. ఉక్రెయిన్ ప్రజల ఆవేదనను ప్రపంచ దేశాలు వినాలని కోరారు. తమ గళాన్ని వినడం, మర్చిపోవద్దని జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. ఉక్రెయిన్‌లోని




అధ్యక్షుడు అంగీకరించారు. రష్యా సైనికులు తమ ప్రజలను చంపేస్తున్నారని రష్యా తమకు శత్రువు అన్నది వాస్తవమని జెలెన్‌స్కీ చెప్పారు. రష్యన్లు తమ ఇళ్లలోకి వచ్చి ఎలా చంపారో చూశామని మరోక దురాక్రమణను ఎవరూ కోరుకోరని అన్నారు. మిత్ర దేశాలు అండగా ఉన్నప్పుడే తమ సైన్యం మరింత బలంగా ఉ ప్రజలు తాము ఒంటరి కాదని గుర్తించుకోవడం ముఖ్యమని తమ ప్రజలకు సూచించారు. తమ ఆలోచనలు, ఆసక్తులను ప్రతిదేశం గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో కాలం నుంచి అమెరికా సాయం చేస్తుంటే.. అలాంటి దేశంలో మాట్లాడే పద్ధతి ఇదేనా అని జెలెన్ స్కీపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తమకు అవమానకరం అన్నారు. మీరు చాలా ధైర్యం ఉన్న వ్యక్తి, అయినప్పటికీ సాయం కావాలంటే అమెరికాతో మైనింగ్ అనుమతిపై ఒప్పందం చేసుకోక తప్పదన్నారు. డీల్ వద్దనుకుంటే చెప్పండి, అమెరికా తప్పుకుంటుంది. రష్యాతో మీరు ఒంటరిగా పోరాటం చేయాలి. మీకు ఇంకో దారి లేదు. సాయం చేసే దేశంతో డీల్ చేసే పద్ధతి ఇది కాదు, ఏమాత్రం కృతజ్ఞత లేకుండా మాట్లాడుతూ మీరు అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు. అసలు మీరు డిమాండ్ చేసే పరిస్థితుల్లో లేరు అంటూ జెలెన్‌స్కీపై డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ప్రాణాలతో చెలగాడం ఆడుతున్నారు. మాతో వ్యవహరించే తీరు, రష్యాతో మీ సమస్య మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశం ఉందని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా చేస్తున్న సాయానికి థాంక్స్ కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కీవ్ లో ఖనిజాల తవ్వకానికి జెలెన్ స్కీ అంగీకరించకపోవడంతో చర్చలు విఫలం కాగా, విందు కూడా జరగలేదు.యుద్ధం మొదలుపెట్టాలంటే కొన్ని రూల్స్ ఉంటాయని జెలెన్ స్కీ చెబుతుంటే మధ్యలో ట్రంప్ కలగజేసుకున్నారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతి ఒప్పందం జరగాలంటే కొన్ని విషయాల్లో రాజీపడక తప్పదని ట్రంప్ స్పష్టం చేయడంతో చర్చలు ముందుకు సాగలేదు. ఖనిజాల తవ్వకం ఒప్పందంపై జెలెన్ స్కీ సంతకం చేయకపోవడం ట్రంప్ ను తీవ్ర అసహనానికి గురిచేసింది. అంతా ఒకే అయితే వీరు సంతకాలు చేసిన అనంతరం మీడియాకు విషయాలు వెల్లడించేవారు . ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరా చేయడం కంటే యుద్ధాన్ని ముగించడం ముఖ్యమని చర్చలకు ముందు ట్రంప్ అన్నారు. కానీ తాజా పరిణామాలతో ఉక్రెయిన్ కు అమెరికా సాయం కొనసాగిస్తుందా లేదా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## రూ.6 వేల కోట్లతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి

### నేడు స్వయం ఉపాధి పథకాలకు యూనిట్ల పంపిణీ
### వనపర్తిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి1(సాక్ష్యం): ప్రపంచాన్ని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేలా మార్చి 2వ తేదీన వనపర్తిలో రూ.6 వేల కోట్లతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని భట్టి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిస్తామని తెలిపారు. రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐల ఉన్నతీకరణ, నైపుణ్యమున్న మానవ వనరులు, నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా, చక్కటి శాంతి భద్రతలు, మంచి వాతావరణం కల్పించామని తెలిపారు. దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామన్నారు. ప్రాంతీయ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెట్టుబడులు మరింతగా వెల్లువెత్తుతాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇతర పథకాలకు రూ.52,000 కోట్లు వెచ్చించామని పేర్కొన్నారు. గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందన్నారు. మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఉద్దేశించిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ మహా నగరంలో మహిళలకు ఆర్థిక చేయూతనిస్తామని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమివ్వాలని సూచించారు. రాష్ట్రంలోని బ్యాంకులు, బ్రాంచీల వారీగా పనితీరును సమీక్షించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా రూ.21,000 కోట్ల రుణమాఫీ చేసినప్పటికీ, బ్యాంకర్లు పంట రుణాల



లక్ష్యాన్ని చేరలేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. తెలంగాణలో ఆహారశుద్ధికి అపార అవకాశాలున్నాయన్నారు. అయితే, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పథకం కింద 4,000 యూనిట్లలో 729 మాత్రమే మంజూరు చేశారన్నారు.మిర్చి, పసుపు, మొక్కజొన్న, అపరాలు, పండ్ల యూనిట్లను ఇతోధికంగా రుణాలిచ్చి ప్రోత్సహించాలన్నారు. ఆయిల్‌పామ్ సాగు రుణాలకు యూనియన్ బ్యాంకు మినహా ఇతర బ్యాంకులు ఏవీ ముందుకు రాలేదన్నారు. పంటల రక్షణ కోసం సోలార్ కంచెల ఏర్పాటుకు బ్యాంకులు రుణాలివ్వాలని తుమ్మల కోరారు. సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎస్‌ఎల్‌బీసీ, నాబార్డు అధికారులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో



చర్చలు జరిపినట్లు సమాచారం. ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

## త్వంలో ఉప ఎన్నికలు తప్పవు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమిషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్‌ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# మొక్కజొన్న విత్తన ఉత్పత్తి నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి గుర్తిస్తాం



ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్) జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించి సింజంట హైటెక్ బయర్ కంపెనీలకు సంబంధించిన నష్టపోయినటువంటి రైతుల క్షేత్రస్థాయి పరిశీలన మూడు మండలాల్లో వాజేడు కన్నాయిగూడెం . వెంకటాపురం మండలాల్లో ఏడు టీమ్స్ ఏర్పాటు చేసి రైతు వారి వివరాలు సేకరించడం జరుగుతున్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతానికి 414 మంది రైతులకు సంబంధించి 838 ఎకరాలు వరకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సంబంధించి నష్టపోయినట్టుగా గుర్తించడం జరిగిందని, ఇంకనూ క్షేత్ర పరిశీలన సోమవారం వరకు కూడా కొనసాగుతుంది తదుపరి ఎవరైనా మిగిలిపోయినట్టయితే రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి వారి వివరాలు అందించినచో బుధవారం వరకు అనగా మార్చి ఐదో తారీకు వరకు పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

# 25 ఏళ్ల తర్వాత తెరుచుకున్న జాతీయ ప్రధాన రహదారి

* గేట్లు ఎత్తివేతకు కృషి చేసిన మంత్రి సీతక్క



ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తర్వాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది. 2001లో నక్సల్స్ పోలీస్ స్టేషన్ దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఉండటంతో మందుపాతర్లను ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేశారు. అప్పటి ఎస్సై, ప్రస్తుత ఏసీపీ కిరణ్ కుమార్ ఎదురుదాడి చేసి వీరోచితంగా పోరాడారు. కాగా, ప్రస్తుతం రోడ్డు మార్గం 25 ఏండ్ల తరువాత ప్రారంభం కావడం జరిగింది.ములుగు మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించి జాతీయ రహదారిపై మూసివేసిన గేట్లు ఎత్తివేశారు దీంతో మంత్రి సీతక్క కి ప్రజలు వాహనదారులు. ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# మంత్రి సీతక్క చొరవ తో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు కు మోక్షం



ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్) 25 ఏళ్ల తర్వాత తెరుచుకున్న రోడ్డును మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన పరిశీలించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు వాహన దారులు సీతక్క కి, పోలీస్ శాఖ వారికి మండల ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పి ఎస్ ఎస్ వై చైర్మన్ చెన్నూరు బాలరాజు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షుడు సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, గంపల శివకందుకూరి రతన్, పడిదాల హన్మంత్, మాదరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోదెం వీరయ్యకు క్యాబినెట్ హోదా కల్పించాలి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 01,(సాక్ష్యం న్యూస్ ), కష్ట కాలంలో పార్టీ కోసం పని చేసిన పోదెం వీరయ్య ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ కోరారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారన్నారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలందరూ పార్టీ మారుతున్న పోదెం వీరయ్య మాత్రం పార్టీ మారలేదని అప్పటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంత ప్రలోభాలు పెట్టిన డబ్బు ఆశ చూపిన నమ్ముకున్న పార్టీని వదలకుండా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఓర్చుకొని నిలబడి జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ ని ముందుకు నడిపించారని అన్నారు . జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి కారణమైన పోదెం వీరయ్య కు క్యాబినెట్ హోదా కల్పించాలని కోరారు

# మెదక్ పట్టణంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృత పర్యటన

**మెదక్ జిల్లా ప్రతినిధి 1 మార్చ్ సాక్ష్యం** ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ల పైన ఎక్కడ కూడా చెత్త కనిపియ్యకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పిస్తాం

* కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి
* కనీస వసతులు ఏర్పాటు చేయలేకపోయినా గత ప్రభుత్వం
* డ్రైనేజీ కాలువ లేక ఇండ్ల ముందు వెదజల్లుతున్న దుర్వాసన
* కరెంటు ఏర్పాటు చేయక అంధకారంలో తండవాసులు
* పరిశీలించి ధైర్యం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**కోదాడ మార్చి1 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని బిక్యతండా గ్రామంలో గత ప్రభుత్వం 60 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసింది.అయితే వాటికి కనీస వసతులు కల్పించకపోవడంతో తండావాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో వారి బాధలను పంచుకున్నారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఇండ్లను నిర్మించినప్పటికీ కరెంటు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించకపోవడంతో తండావాసులు నానాఅవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ...ఇన్నేళ్ల నుండి కరెంటు లేక, అంధకారంలో ఉంటున్న తండవాసుల అవస్థలను పరిశీలించామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్లా సీతారాం రెడ్డి, ఎర్రవరం పిఏసిఎస్ వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగర్రాయి దేవాలయ కమిటీ చైర్మన్అమరనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంబేద్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాన్ రాజ్ రాములు, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

* సామాజిక ఉద్యమకారుడు ఎస్ గణపతి



నారాయణఖేడ్ మార్చ్ 1 (సాక్ష్యం న్యూస్ )ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లాలో భీమ్ ఆర్మీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ గారి పై కాన్వాయ్‌పై జరిగినా దాడి నీ తీవ్రంగా ఖండిస్తున్నాం . దీనిపై యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ వైఫల్యాన్ని, బీజేపీ పాలనలో కులవివక్ష ఇంకా బలంగా ఉందని ఎస్ గణపతి అన్నారు.ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ గారి రాక గురించి ముందే సమాచారం ఉన్నప్పుడు, ఆయన కాన్వాయ్‌పై దాడి జరగడమేంటి? పోలీసుల సమక్షంలోనే దాడి జరిగితే, నేరస్తులకు ప్రభుత్వ మద్దతు ఉందని అర్థం చేసుకోవాలా...? ఇంతకు ముందు కూడా చంద్రశేఖర్ ఆజాద్ గారి పై కాల్పులు జరిగాయి. అయినప్పటికీ భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం యూపీ ప్రభుత్వ వైఫల్యమా, లేక కుట్రనా..? దాడి చేసినవారి సంఖ్య ఎక్కువగా ఉన్నా, వారిపై ప్రణాళికాబద్ధంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. వెనుక పెద్ద కుట్ర ఉందని నమ్మాలి? ఉత్తరప్రదేశ్‌లో దళితులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం మౌనంగా ఉండటమే వీటికి ప్రోత్సాహం. ఇప్పటివరకు మేము న్యాయబద్ధంగా ప్రశ్నించాం. కానీ, ప్రభుత్వం నేరస్థులకు రాజ్యాంగం రక్షణం కల్పించదు మేము పోరాటానికి సిద్ధము.దాడికి పాల్పడిన నిందితులపై సీబీఐ విచారణ జరిపించి, వారిని కఠినంగా శిక్షించాలి ఎస్ గణపతి అన్నారు చంద్రశేఖర్ ఆజాద్ గారి కి అత్యున్నత భద్రత కల్పించాలి

, అలాగే బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలి. కుల అణచివేతపై యోగి ప్రభుత్వం మౌనం వీడి, నేరస్తులను తక్షణమే అరెస్ట్ చేయాలి.ఇకపై మేము సహించం – న్యాయం కోసం పోరాటమే మార్గం ఎంచుకుంటాం. బహుజన సమాజాన్ని భయపెట్టాలని చూస్తే, తగిన గుణపాఠం చెబుతాం! కులవివక్షను ప్రోత్సహించే పాలకుల దౌర్జన్యంపై దేశవ్యాప్త సామాజిక ఉద్యమకారులు గ సిద్ధంగా ఉన్నాము!. బీజేపీ దళిత వ్యతిరేక విధానాలను తక్షణమే నిలిపివేయాలి,లేకపోతే తొందరలోనే గట్టిగా సమాధానము చెబుతాం

# సేయింట్ జోసెఫ్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు.!!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.**శివంపేటమండల కేంద్రం లోని మగ్దుంపూర్ సేయింట్ జోసెఫ్ పాఠశాలలో శనివారం పదో వార్షికోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కరస్పండెంట్ పాదర్ సాజీ వర్గీస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాదర్ దన్ రాజ్, వినీత్ కుమార్, సిస్టర్ రీతా మేరీ, జాబిన్ జాన్, వి6 రిపోర్ట్ పెద్దగోని నటరాజ్ గౌడ్ హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులతో నృత్యాలు, డీజే పాటలతో డాన్స్ చేశారు.

ఈసందర్భంగా పాదర్ దన్ రాజ్ మాట్లాడుతూ ఇంతటి చక్కటి వాతావరణంలో సేయింట్ జోసెఫ్ ఇంగ్లిష్ స్కూల్ నిర్వహించడం సంతోషకరమని, పండగ వాతావరణంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషకరమని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినీత్ కుమార్, పాదర్ సమీర్, పవన్, రిచర్డ్ రోస్,వీరబాబు, విన్సెంట్,పావని, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాజిపేట్ చౌరస్తా లో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు



కాజీపేట(సాక్ష్యం న్యూస్ ) :హనుమకొండ జిల్లా కాజిపేట్ చౌరస్తా లో మాదిగ మహాజనులవేదిక ఆధ్వర్యంలో ఏ బి సి డి వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు శ్రద్ధంజలి గటిస్తూ అమరవీరుల చిత్రపటానికి పూలమాలు వేస్తూ నివాళులు అర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బేట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 2009 లో వర్గీకరణ చేయాలనీ సురేందర్ మాదిగ దామోదర్ మాదిగ మహేష్ మాదిగలు అమరులైనారుఅని అలాగే మార్చి 1 ని మాదిగ అమరవీరుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని మాదిగ మహాజనుల వేదిక ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లె కుమార్ ఆరూరి సాంబయ్య మేకల రవి ఇమ్మడి రవి బరిగేల వినయ్ గాదెపాక రమేష్ బొడ్డు సదానందం మాచర్ల జయాకర్ కుమ్మరి ప్రతాప్ ఇమ్మడి బాబు సిరిపాక కుమార్ గబ్బేట ఎల్లేష్ కాళేశ్వరం శ్రీకాంత్ గాదెపాక రాజు బొడ్డు దేవయ్య మేకల మల్లికార్జున్ గబ్బేట కరుణ్ కుమ్మరి రాజు బోయజ్ కాదసి రామస్వామి నల్ల వెంకటేష్ కుమ్మరి బాబు ఈదురు అనిల్ కుమార్ బొల్లె శ్రీనివాస్ బస్కె తిరుపతి కోర్నెలు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల మధ్య భాగస్వామ్యం సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహాలు ఉండాలి



**ఎంఈఓ సలీం షరీఫ్**

కోదాడ మార్చి 01(సాక్ష్యం)ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ విద్యార్థులతో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు,కొండా వెంకటేశ్వర్లు బృందం టీన్వింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడను సందర్శించడం జరిగినది.ఈ కార్యక్రమం కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ ఆయా పాఠశాలలో విద్యాబోధన,తరగతి గదులు,బోధనా పద్ధతులు,విద్యా సామర్థ్యాలు,పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు,లైబ్రరీ,సైన్స్ ప్రయోగశాలలు,ఆట స్థలము,విద్యార్థుల క్రమశిక్షణ,ప్రభుత్వ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ప్రత్యేకతల గురించి సందర్శించిన బృందానికి చూపించి తెలియజేశారు.ఈ సందర్భాన కార్యక్రమ నిర్వహణ ద్వారా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కోసం మెరుగైన విధానాలు రూపకల్పనకు దారి తీస్తుందని అభిప్రాయపడినారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలుర కోదాడ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మీనాక్షి,ఉపాధ్యాయులు పద్మావతి,బడుగుల సైదులు,మస్తాన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే విజయం సాధ్యం..

* పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి..




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 01,(సాక్ష్యం న్యూస్ ), విద్యార్థులు కష్టపడి చదివితే విజయం సాధ్యమవుతుందని జానంపేట జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు ముళ్లపూడి ప్రకాశం పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు రూ.2500 విలువచేసే పరీక్ష సామాన్లు కలిగిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సీఆర్పీలు ముఖేష్, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు , తదితరులు,పాల్గొన్నారు

# ఏడుపాయల దర్శనానికి వచ్చి ఇద్దరు మృతి చెందిన సంఘటన పోతన్ శేట్ పల్లి చోటు చేసుకుంది



**మెదక్ జిల్లా ప్రతినిధి 1 మార్చ్ సాక్ష్యం** ఏడుపాయల జాతరకు మహారాత్రి సందర్భంగా హైదరాబాద్ కు సంబంధించిన భక్తులు మూడు రోజుల క్రితం కుటుంబంతో భక్తులు వచ్చారు. అయితే. జాతర పూర్తి కావడంతో ఈరోజు శనివారం తిరుగు ప్రయాణానికి స్నానం చేయడానికిని నలుగురు యువకులు మంజీరా పరివాహ నదిలో దిగారు. నలుగురు స్నానం ఆచరిస్తుండగా ఇద్దరు నీట మునిగి చనిపోయారు. మరో ఇద్దరికి గజాయితగాల ద్వారా కాపాడారు. మునిగిపోయిన వారిని గంట తర్వాత భయటకు తీశారు. ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డ వారిని కుటుంబీకులతో హైదరాబాద్ కు వెళ్లారు.మరో ఇద్దరి మృతదేవాలను ప్రభుత్వాసుపత్రిలో పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గోపాల్.మృతుడి తండ్రి జమున మృతుది తల్లి

# స్టేడియం దగ్గరలోని బాలసదనం ని తనిఖీ చేయడం జరిగినది.

* బాలసదనంలో ఉన్న పిల్లల చదువు, ఆరోగ్యం మరియు వసతుల గురించి తెలుసుకున్నారు.

వంట శాల తనిఖీ చేసి ఆహారం గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే బాలసదన్ వస్తున్న ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని పిల్లలకు కాప్ లు పండ్లు, బ్యాగ్ లు డిస్ట్రబ్యూషన్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీమతి కరుణశీల గారు, డీసీపీఓ మెదక్; ; శ్రీ బాలనర్సిములు గారు, లీగల్ అడ్వైసర్ ; బాలసదనం విద్యార్థినిలు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ: చందంపేట: మార్చ్ 01(సాక్ష్యం)** చందంపేట మండలం నక్కల గండి తండాకు చెందిన కాట్రావత్ రూప్ల సరోజ దంపతులకు చెందిన ఇద్దరు అబ్బాయిలు (7సంవత్సరాలు, 5సంవత్సరాలు) నక్కలగండి ప్రాజెక్టు వద్ద నిన్న సాయంత్రం ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వారి యొక్క ఇంటికి వెళ్లి మృతుల తల్లిదండ్రులను పరామర్శించి, ధైర్యంతో ఉండాలని చెప్పి మీకు భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పడం జరిగింది.అలాగే ఈ ఎండాకాలం సమయంలో బడి పిల్లలు, చిన్న పిల్లలు ఇంటి వద్దే ఉంటారు కాబట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ; మార్చ్ 01(సాక్ష్యం)** దేవరకొండ మండలం కమలాపురం వీరభద్ర స్వామి జాతర సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయంలో మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ సుభాష్. బొడ్డు గోపాల్ గౌడ్. బాదేపల్లి పులి రాజ్. గుండాల వెంకట్ యాదవ్. మాజీ సర్పంచ్ దసురు. కడారి మల్లేష్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందజేత




**చిట్యాల మార్చ్ 01(సాక్ష్యం);** లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో క్లబ్ సెక్రటరీ రెగులగడ్డ నర్సింహ గౌడ్ ఆర్థిక సహకారం తో చిన్న కాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి వార్షిక పరీక్షలకీ హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఎగ్జామ్, జ్యామెట్రి బాక్స్, పెన్స్, పెన్సిల్స్ ఇతర స్టేషనరీ ఐటమ్స్ అందచే యడం జరిగింది.అనంతరం క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకి తల్లి తండ్రులకీ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏంఈఓ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదా నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం నర్సింహ ను ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కోశాధికారి శ్రీకాంత్,ఉపాధ్యక్షులు మాధవరెడ్డి,జాయింట్ సెక్రటరీ కరుణాకర్ గౌడ్,డైరెక్టర్ సైదులు గౌడ్ భాస్కర్ గౌడ్,నరేందర్ గౌడ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చిట్యాల మార్చ్01(సాక్ష్యం);** రైతాంగ సమస్యల పై రాజీలేని పోరాటాలు చేస్తున్న తెలంగాణ రైతు సంఘంలో రైతులు సభ్యులుగా చేరాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శనివారం నాడు రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం చేసి మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించటం లో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహ, పంది నరేష్,అరూరి శంభయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, యాదిరెడ్డి, లింగారెడ్డి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేసిన: జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్



**చిట్యాల మార్చ్ 01(సాక్ష్యం):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఇచ్చిన దిశా నిర్దేశం మాలో కొత్త ఉత్తేజాన్ని నింపింది అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. నిన్న గాంధీభవన్లో జరిగిన సమావేశం గురించి ఆయన శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు లేకుంటే పార్టీ మనుగడ లేదని పార్టీ కోసం కష్టపడిన పార్టీ జెండాను భుజాలపై మోసిన కార్యకర్తల తగిన న్యాయం జరగాలని గడిచిన పది సంవత్సరాలు పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిన ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత దక్కాలని నామినేటెడ్ పదవులు ఇవ్వాలని 40 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న మాలాంటి వారిలో మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు మాలో ఎంతో ఉతేజాన్ని ఇచ్చిందని అన్నారు. పార్టీ కోసం నిరంతరం కుటుంబాన్ని వ్యక్తిగత జీవనాన్ని వదులుకొని పనిచేస్తున్న పార్టీ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్త గురించి ఆలోచించి మాలో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిభ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

* యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి
* కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులుమంచి ఫలితాలు సాధించవచ్చు



**మిర్యాలగూడ డివిజన్ మార్చి 01 (సాక్ష్యం న్యూస్ )** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 02 నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక బక్కల వాడి హైస్కూల్ లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గారు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు ధర్నాలు ఆందోళనలు బంద్ లు కాకుండా పదో తరగతి విద్యార్థులకు మొదటిసారి రాసే కామన్ ఎగ్జామ్ కు విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇప్పటివరకు ఎంత చదివాము ఇంకా ఎంత కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరెందుకు కృషి చేయాలని ఇలాంటి ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఒక ప్రాక్టీస్ లాగా ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో జరిగే పదో తరగతి విద్యార్థుల కామన్ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలని కష్టపడి రాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలవాలంటే బాగా చదివి ఉన్నత స్థానంలో ఎదిగినప్పుడే విద్యార్థులు చదివిన చదువుకు ఫలితం ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ యొక్క పరీక్షను ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు హాజరై జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను విజయవంతం చేయాలనికొరారు. ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ని అభినందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పదో తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసెందుకు ఈ పరీక్షను ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాల్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థులు 30 రూపాయల ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. సంప్రదించాల్సిన నెంబర్లు 7730005726, 9182865288 ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్నాటి శీను నెహ్రూ కే శ్రీనివాస్ సైదా నాయక్ నజీర్ నాయకులు అఖిల్ బన్నీ వెంకటేష్ న్యూ మాన్ విద్యార్థులు నందిని పూజ హిమ బిందు శ్రీవాణి గణేష్ వర్షిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చదువుకుంటే అన్ని రంగాలలో లక్ష్యం సాధించొచ్చు




* జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
* జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**నల్గొండ మార్చి 01(సాక్ష్యం):** మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారని అన్ని రంగాలలో లక్ష్యం సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు చదువుకోవాలని, ఐకమత్యంగా ఉండాలని ఆమె అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఇంటి పనులు చేస్తూ టైలరింగ్ నేర్చుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. కుటుంబంలో మహిళలు బాగా చదువుకుంటే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, వయసుతో చదువుకు సంబంధం లేదని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహించేవారు సైతం 50 సంవత్సరాల తర్వాత చదువుకొని కంపెనీలను ప్రారంభించి సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు చాలా మంది ఉన్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పైకి ఎదగాలని చెప్పారు. ఇది చదువుద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఇందుకు పుస్తకాలను బాగా చదవాలని, తాను సైతం తెలంగాణ ఉద్యమంపై అవగాహన కోసం అనేక పుస్తకాలు చదివానని తెలిపారు. కాగా దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్లు నేర్చుకునేందుకుగాను మిషన్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, 30 మందికి కుట్టు మిషన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, తదితరులుఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





* విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానాలలో ఉండాలి:ఎంఈఓ
* అహల్లాదకర వాతావరణం లో విద్యార్థుల బోధన
* అద్వితీయంగా విభిన్న పాత్రలలో విద్యార్థులు

**చిట్యాల మార్చ్ 01(సాక్ష్యం);** చిట్యాల మండలం చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రాజకీయ నాయకులుగా ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు.సీఎం తేజ,జిల్లా కలెక్టర్ కృతి, డీఈవో నీలిమ,ఎంఈఓ భవాని,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మామిడి అక్షిత,గ్రామ సర్పంచ్ అక్షిత ఉపాధ్యాయులుగా బోధన బాధ్యతలు విద్యార్థులు చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పానుగోటి సైధా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులుగా మారి బోధన చేయడం వల్ల ఎలాంటి అనుభూతి వస్తుందో ఎలాంటి ఇబ్బందులు ఉంటాయా స్వయంగా విద్యార్థులు తెలుసుకున్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఈరోజు పోషించిన పాత్రల్లో నిజమవాలని మంచి స్థాయిలో ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అద్భుతంగా బాధ్యతలు నిర్వహించిన మామిడి అక్షితను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలయ్య,బాలకృష్ణ,మాధవి, చంద్రశేఖర్, గఫార్, శ్రీలత, నవ్య, సుస్మిత పాలుగోన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

చిన్నకాపర్తి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విధి నిర్వహణలో పాల్పంచుకున్నారు ప్రధానోపాధ్యాయురాలుగా భాగం సాత్విక,జిల్లా కలెక్టర్ భాగం శ్రీకృతి,డిఇఓగా పాకల చైతన్య, ఎంఈఓ తిరుమలదాస్ జ్ఞానేశ్వర్, విద్యార్థులు తమ బాధ్యతలు అద్వితీయంగా నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఎం ధనలక్ష్మి బహుమతులు అందజేశారు.

## పెద్ద కాపర్తిలో స్వపరిపాలన దినోత్సవం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు,రాజకీయ నాయకులు పాత్రలను చక్కగా పోషించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లుకెందర్ రెడ్డి,ఉపాధ్యాయులు రాధా, యశోదర, కైలాష్, లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి,రవీందర్, విజయలక్ష్మి,బ్రహ్మయ్యా, యుగేందర్ రెడ్డి,శ్రీనివాస్,సంతోష, వెంకటేష్,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల మెయింటెనెన్స్ చేయడంలో జీహెచ్ఎంసీ విఫలం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బాలానగర్, మార్చి 1 :** పార్కుల మెయింటెనెన్స్లో జీహెచ్ఎంసీ పూర్తిగా విఫలమైందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. కూకట్పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్పల్లి నియోజకవర్గంలో కోట్లాది నిధులు కేటాయించి పార్కులను అభివృద్ధి చేసి, మెయింటెనెన్స్ బాధ్యతలు అందజేశామని తెలిపారు. కానీ ఆ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకుండా ఆయా పార్కులు అధ్వాన్నంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ అధికారుల పనితీరు, పార్కుల నిర్వహణలో లోపం కారణంగా ప్రజలు పార్కులకు రావడం లేదని అన్నారు. కూకట్పల్లి ఐడియల్ చెరువు దగ్గర ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పార్క్.. జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అధ్వానంగా తయారైందని అన్నారు. కేపీహెచ్బీ కాలనీ పరిధిలోని మలేషియన్ టౌన్షిప్లో ఐదెకరాలు, 15వ ఫేజ్లోని చిత్తరమ్మ టెంపుల్ దగ్గర కావ్య స్థలము, 9వ ఫేస్ లోని రెండు ఎకరాల ఖాళీ స్థలాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకొని అభివృద్ధి చేసి మెయింటెనెన్స్ చేయాలని సూచించారు. అదేవిధంగా కాముని చెరువును అభివృద్ధి చేసి తీర్చిదిద్దాలని అన్నారు.పార్కులు, ఆట స్థలాలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం వాకింగ్ కోసం వచ్చే స్థానిక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. ఐదో ఫేజ్ లోని ట్రయాంగిల్ పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాలుగో ఫేజ్ ఫస్ట్ బస్ స్టాప్ వద్ద గల థీమ్ పార్కును, బస్తీ దవాఖాన ముందు గల పెద్ద పార్కును కూడా పరిశీలించి పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పార్కులలో ఎలాంటి నగదు వసూలు చేయకుండా అందరికీ ప్రవేశం కల్పించామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.

# ఘనంగా విద్యావేత్త కుందూరు జయపాల్ రెడ్డి షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు


* షష్టిపూర్తికి హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
* షష్టిపూర్తి సందర్భంగా జయపాల్ రెడ్డి శైలజా దంపతులకు వెల్లి విరిసిన అభినందనలు, ఆశీర్వాదాలు
* కూతుళ్లు తేజస్విని, కేతనాల ఆధ్వర్యంలో మిన్నటిన షష్టిపూర్తి సంబరాలు



**కోదాడ మార్చి1( సాక్ష్యం)** కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విద్యావేత్త కుందూరు జయపాల్ రెడ్డి, శైలజ పుణ్య దంపతుల షష్టిపూర్తి వేడుకలు కోదాడ పట్టణంలోని వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేడుకలకు ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే అనురాగ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై జయపాల్ రెడ్డి శైలజ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జైపాల్ రెడ్డి దంపతులు నిండు నూరేళ్లు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జైపాల్ రెడ్డి క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేసే వ్యక్తి అని కొనియాడారు షష్టిపూర్తి వేడుకలను జరుపుకోవడం అభినందనీయమన్నారు కాగా షష్టిపూర్తి వేడుకలు జైపాల్ రెడ్డి శైలజ దంపతుల కుమార్తెలు తేజస్విని, కేతనాల నిర్వహించడం విశేషం. కాగా బంధువులు మిత్రులు పెద్ద ఎత్తున షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొని దంపతులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి శైలజ దంపతుల అల్లుళ్ళు సీతారామిరెడ్డి సుమన్ రెడ్డి మనుమలు అశ్విత్ రెడ్డి ఆహాన్ రెడ్డి మనుమరాలు హంసిక రెడ్డి బంధువులు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కింగ్ ఫిషర్ బీరులో నలకలు...

* అవాక్కైనా యువకుడు...
* కోదాడలోని బార్ రెస్టారెంట్ లో జరిగిన ఘటన...
* ప్రజల ప్రాణాలతో చెలగాటం.




**కోదాడ మార్చి 1 (సాక్ష్యం)** చల్లగా చిల్ అవుదామని బార్ కు వచ్చిన యువకుడికి అనుకొని సంఘటన ఎదురైంది. కింగ్ ఫిషర్ బీర్ లో నలకలు రావడంతో అవాక్కయ్యాడు. ఈ ఘటన కోదాడ పట్టణంలోని ద్వారక బార్ అండ్ రెస్టారెంట్ లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. యువకుడు తెలిపిన వివరా ల ప్రకారం... పట్టణంలోని ద్వారక బార్ అండ్ రెస్టారెంట్ కి వెళ్లిడబ్బులు చెల్లించి తీసుకున్న కింగ్ ఫిషర్ బీర్ సగం తాగిన తర్వాత, పాకురు,నలకలు వచ్చావని తెలిపాడు.ఇదేమిటని నిర్వాహకులను ప్రశ్నిస్తే వారు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతూ, ఏం చేసుకుంటావో చేసుకో అంటూ సదరు యువకుడుపై దుర్భాషలాడినట్టుగా తెలిపారు. కంపెనీ బీర్లలో కూడా ఈ విధంగా పాకురు రావడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఏంటని యువకుడు ప్రశ్నించాడు. అధికారులు చూసిచూస్తున్నట్లుగా వ్యవహరించడంతో ఎక్స్పైర్ అయిపోయిన కూడా ప్రజలకు అంట కడుతున్నారని, అధికారులు స్పందించి తక్షణమే సదరు బార్ అండ్ రెస్టారెంట్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరాడు.

# వీటితో వయసు కనిపించదట..!



**కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు, గీతలు వస్తుంటాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. మరి ఈ సమస్యను నివారించుకోవాలంటే పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.****కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు, గీతలు వస్తుంటాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. మరి ఈ సమస్యను నివారించుకోవాలంటే పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.**

**బ్లూబెర్రీ**



చర్మ సౌందర్యానికి ఉపయోగపడే పాలీఫినోల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, విటమిన్లు.. మొదలైనవి బ్లూబెర్రీ పండ్లలో అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ ముప్పు నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే కొత్త చర్మకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ఇవి సహాయపడతాయి. కాబట్టి వీటిని రోజూ తీసుకోవడం వల్ల నవయవ్వనంగా మెరిసిపోవచ్చంటున్నారు నిపుణులు.

**టొమాటో**



టొమాటోలో ఉండే లైకోపీన్ సూర్యుడి నుంచి వెలువడే అతి నీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగై చర్మానికి మెరుపు వస్తుంది.

**తేనె**



తేనెలో ఉండే ఔషధ గుణాలు చర్మాన్ని నవయవ్వనంగా ఉంచడంలో సహాయ పడతాయి. అందుకే తేనెను ఆహారంలో భాగం చేసుకోవడంతో పాటు, పలు ఫేస్‌ప్యాక్స్‌లోనూ వాడచ్చు.

**పెరుగు**



చర్మానికి ఉపయోగపడే బ్యాక్టీరియా పెరుగులో ఉంటుంది. దీనివల్ల చర్మం లోలోపలి నుంచి మెరిసిపోతుంది.
చర్మంపై వచ్చే అలర్జీ, దద్దుర్లను తగ్గించడంలోనూ పెరుగులో ఉండే ప్రొబయోటిక్స్ తోడ్పడతాయి.

**ఓట్స్**



మొక్కల నుంచి ఉత్పత్తయ్యే ఓట్స్, గోధుమ, బార్లీ.. వంటి వాటినీ మనం రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడకుండా, తద్వారా వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు.

గ్రీన్ టీ

మన శరీరంలో ఎప్పటికప్పుడు కొత్త చర్మ కణాలు ఉత్పత్తయితే చర్మం తాజాగా, నవయవ్వనంగా కనిపిస్తుంది. ఇందుకోసం యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే గ్రీన్ టీని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

**నీటి శాతం తగ్గకుండా!**



చర్మం నవ యవ్వనంగా కనిపించాలంటే మన శరీరంలో నీటిశాతం తగినంత ఉండాలి. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగడంతో పాటు నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. వీటితో పాటు యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కాయగూరల్నీ ఎక్కువ మొత్తంలో తినడం అలవాటు చేసుకుంటే వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించుకోవచ్చు.





# ఇలా దువ్వుకుంటే జుట్టు రాలదట..!

**జుట్టును అదే పనిగా దువ్వుకుంటే ఎక్కువగా రాలిపోతుందనుకుంటాం.. అందుకే ఏదో అలా పైపైన దువ్వుకొని జడ వేసేసుకుంటాం. అయితే ఇలా చేయడం వల్ల కూడా చిక్కులు కట్టి జుట్టు రాలిపోతుంటుంది. అందుకే హడావిడిగా కాకుండా.. కుదుళ్ల నుంచి చివర్ల దాకా నెమ్మదిగా జుట్టును దువ్వుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్లకు రక్తప్రసరణ మెరుగై ఒత్తుగా పెరుగుతుందని చెబుతున్నారు.****జుట్టును అదే పనిగా దువ్వుకుంటే ఎక్కువగా రాలిపోతుందనుకుంటాం.. అందుకే ఏదో అలా పైపైన దువ్వుకొని జడ వేసేసుకుంటాం. అయితే ఇలా చేయడం వల్ల కూడా చిక్కులు కట్టి జుట్టు రాలిపోతుంటుంది. అందుకే హడావిడిగా కాకుండా.. కుదుళ్ల నుంచి చివర్ల దాకా నెమ్మదిగా జుట్టును దువ్వుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్లకు రక్తప్రసరణ మెరుగై ఒత్తుగా పెరుగుతుందని చెబుతున్నారు.**

**నెమ్మదిగానే ఎందుకు?**

సాధారణంగా మనం రోజూ జుట్టు దువ్వుకునే క్రమంలో సుమారు 50 నుంచి 100 వెంట్రుకల దాకా రాలిపోతాయంటున్నారు నిపుణులు. అయితే హడావిడిగా దువ్వడం వల్లే ఇలా జరుగుతుందని, అదే కాస్త సమయం వెచ్చించి నెమ్మదిగా దువ్వుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య క్రమంగా తగ్గుతుందని చెబుతున్నారు.
కుదుళ్లలో సహజసిద్ధమైన నూనెల్ని విడుదల చేసే సెబేషియస్ గ్రంథులుంటాయి. దువ్వే క్రమంలో అవి ప్రేరేపితమై అవసరమైన మొత్తంలో నూనెల్ని విడుదల చేస్తాయి. ఫలితంగా కుదుళ్లు, జుట్టు తేమను కోల్పోకుండా ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది.. అలాగే కేశాల్ని పట్టుకుచ్చులా మెరిపిస్తుంది.
దువ్వుకునే క్రమంలో కుదుళ్లకు చక్కటి మసాజ్ అందుతుంది. తద్వారా అక్కడ రక్తప్రసరణ మెరుగై.. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది.
జుట్టులో దుమ్ము-ధూళి చేరి.. సరిగ్గా దువ్వకపోతే చిక్కులు కట్టినట్లుగా తయారవుతుంది. జుట్టు రాలడానికి ఇదీ ఓ కారణమే! కాబట్టి ఇలాంటప్పుడు చిక్కులు తొలగిస్తూ జుట్టును దువ్వుకోవడం వల్ల జుట్టు రాలకుండా ఉండడంతో పాటు వెంట్రుకలు-కుదుళ్లలో చిక్కుకున్న దుమ్ము-ధూళి కూడా తొలగిపోతాయి.

**ఎన్నిసార్లు దువ్వుకోవాలి?**

జుట్టు దువ్వుకోవడం మంచిదన్నాం కదా అని ఎలా పడితే అలా.. ఎంతసేపు పడితే అంతసేపు దువ్వుకోవడం కూడా మంచిది కాదంటున్నారు నిపుణులు. అందుకే రోజుకు రెండుసార్లు దువ్వుకోవడం మంచిదంటున్నారు. అది కూడా దువ్వెన కుదుళ్లకు తాకేలా, వెంట్రుకల్లో చిక్కులు తొలగించుకుంటూ పైనుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకోవాలి. ఇక ఈ క్రమంలో చెక్కతో చేసిన ప్యాడిల్ బ్రష్/దువ్వెన ఉపయోగిస్తే వెంట్రుకలు, కుదుళ్లు డ్యామేజ్ కాకుండా ఉంటాయంటున్నారు నిపుణులు.
తడి జుట్టు ఇలా!
తడిగా ఉన్న జుట్టును ఆరాక దువ్వుకుందాంలే అని వదిలేస్తుంటారు చాలామంది. తద్వారా వెంట్రుకలు చిక్కులు కట్టే అవకాశం ఉంటుంది. అందుకే తడిగా ఉన్న జుట్టును ఇలా దువ్వుకోవాలి.
తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవాలి. ఒకవేళ ఈ అలవాటు లేని వారు దీన్ని వదిలేయచ్చు.
ఇప్పుడు బ్రిజిల్స్ మధ్య గ్యాప్ ఎక్కువగా ఉన్న, చివర్ల వద్ద మృదువైన బొడిపెల్లా ఉన్న దువ్వెన తీసుకొని కుదుళ్ల వద్ద నుంచి చివర్ల దాకా దువ్వుతూ రావాలి. ఈ క్రమంలో ఎక్కడైనా చిక్కులు కట్టినట్లు అనిపిస్తే వేళ్లతో వాటిని తొలగించాలి.
చిక్కులన్నీ తొలగిపోయాక.. మరోసారి జుట్టును పైనుంచి కింది వరకు దువ్వుకుంటే సరిపోతుంది. తడి జుట్టు బలహీనంగా ఉంటుంది కాబట్టి చిక్కులు తొలగించుకునేలా దువ్వుకుంటే చాలు.

**పొడి జుట్టు కోసం..!**

జడ వేసుకున్నా, ముడేసుకున్నా, వదిలేసినా.. జుట్టు ఎక్కువగా చిక్కులు కట్టేది చివర్ల వద్దే.. కాబట్టి ముందుగా ఆ భాగంలో చిక్కులు తొలగించుకోవాలి. ఇందుకోసం జుట్టు మధ్య భాగం నుంచి కింది వరకు చిక్కులు తొలగించుకుంటూ నెమ్మదిగా దువ్వాలి.
ఇప్పుడు ఇంకాస్త పై నుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకుంటూ రావాలి. ఆ తర్వాత ఇంకాస్త పై నుంచి.. ఆఖరుగా కుదుళ్ల నుంచి కింది దాకా మరోసారి జుట్టు మొత్తాన్ని దువ్వాలి. ఇలా చేయడం వల్ల చిక్కులు తొలగిపోతాయి.. జుట్టు కూడా ఎక్కువగా రాలకుండా ఉంటుంది.



# ‘తొక్క’తోనూ అందం

**అందం సంరక్షణకు అమ్మాయిలు ఎన్నెనో ప్రయత్నాలు చేస్తుంటారు. మెరుపుకోసం ఖరీదైన క్రీములూ వాడుతుంటారు. మరి అరటిపండు తొక్కని ఎప్పుడైనా ప్రయత్నించారా?శుభ్రమైన ముఖానికి అరటిపండు తొక్క లోపలి భాగంతో అయిదు నిమిషాలు మృదువుగా రుద్దండి. ఆపై కొద్దిసేపు అలా వదిలేసి, చల్లని నీటితో కడిగేయాలి. తరవాత మాయిశ్చరైజర్ రాస్తే సరి. ఇది నైట్ మాస్క్‌లా పనిచేస్తుంది.**

ఈ తొక్కలో చిన్న ముక్క తీసుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. దానికి అరచెంచా చొప్పున ఫ్రెష్ క్రీమ్, తేనె కలపాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా వేసి, పది నిమిషాలయ్యాక కడిగేయండి. దీన్ని స్క్రబ్‌లానూ వాడొచ్చు. ఈ తొక్క మీద కొద్దిగా పంచదార, తేనె వేసి ముఖానికి రుద్దితే సరి. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగి, మాయిశ్చరైజర్ రాయాలి. ఇది మృతకణాలను తొలగించేస్తుంది.
చుండ్రుకి చెక్ పెట్టాలంటే... కప్పు అరటి పండు తొక్కల పేస్ట్‌కి... పావుకప్పు కొబ్బరిపాలు, టేబుల్‌స్పూను పెరుగు కలిపి, మిక్సీ పట్టండి. దీన్ని తలకు పట్టించి అరగంట వదిలేయాలి. తరవాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేస్తే చాలు.
అరటి పండు తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్, ఎండవేడి వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని కాపాడతాయి. అరటి తొక్కలోని బి6, బి12 విటమిన్లు చర్మసమస్యలను దూరం చేసి నిగారింపు తెస్తాయి. వృద్ధాప్యఛాయలనూ దూరం చేస్తాయి. ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మాడును శుభ్రం చేయడమేకాదు... చుండ్రు, ఎగ్జిమా వంటివాటిని తగ్గిస్తాయి. పొటాషియం చర్మానికీ కురులకీ తేమను అందిస్తుంది. ఎన్ని ప్రయోజనాలో కదా... అందుకే పనికిరాదని చెత్తలో పడేయక చర్మ సంరక్షణకు ప్రయత్నించండి.





# ‘పసుపు నూనె’తో.. ప్రయోజనాలెన్నో!

అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ వాడడం మనకు అలవాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల కూడా సౌందర్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..
అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ వాడడం మనకు అలవాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల కూడా సౌందర్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..
మొటిమలకు విరుగుడు!
సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తై జిడ్డుగా మారుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా మొటిమల బెడద తగ్గుతుంది.ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి తేమనందించి పొడి చర్మ సమస్యను దూరం చేస్తాయి.
ముఖంపై ముడతలు, గీతలు రాకుండా చేసి.. తద్వారా నవ యవ్వనంగా కనిపించేలా చేసేందుకు ఈ నూనె తోడ్పడుతుంది.
కురులకు..
ఈ ఎసెన్షియల్ ఆయిల్ వల్ల చర్మానికే కాదు.. కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. చుండ్రుని నివారించడంతో పాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది ఉపకరిస్తుంది. అలాగే దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇవి కుదుళ్లలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయి. దీనికోసం ఈ నూనెను నేరుగా కాకుండా మనం ఉపయోగించే సాధారణ నూనె (కొబ్బరినూనె, బాదంనూనె..)లో కొన్ని చుక్కలు కలుపుకొని ఉపయోగించాలి.
ఇతర ప్రయోజనాలు..
ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కాబట్టి వాపు నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఈ ఆయిల్‌ను ఉపయోగించచ్చు.పాదాల్లో పగుళ్లను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపకరిస్తుంది. దీనికోసం కొబ్బరినూనె లేదా ఆముదంలో రెండు చుక్కల పసుపు నూనె కలిపి ఆ మిశ్రమంతో రోజూ పాదాలను మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల తక్కువ సమయంలోనే పగుళ్లు తగ్గడంతో పాటు పాదాలు మృదువుగా మారతాయి. ఇందులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి.
కొన్ని రకాల మచ్చలను నివారించే సౌందర్యోత్పత్తుల్లో కూడా ఈ నూనెను వాడతారు.

## నమ్మించారు ... కిడ్నీ మాయం చేశారు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
నమ్మించారు డబ్బు ఆశ చూపారు కిడ్నీ మాయం చేశారు.చివరికి బాధితుడి కూతురు ఫిర్యాదు తో వెలుగు చూసిన వైనం....మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామ శివారు పోలేపల్లికి చెందిన చిట్టిబాబు అనే వ్యక్తిని నమ్మబలికి కిడ్నీ మార్పిడికి పాల్పడిన ఘటన శనివారం ఆలస్యంగావెలుగులోకి వచ్చింది. కిడ్నీ మార్పిడి అనంతరం సరైన చికిత్స అందించకపోవడంతో అనారోగ్యం పాలైన చిట్టిబాబు ఇప్పుడు ప్రాణాపాయ స్థితిలోమహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై చిట్టిబాబుకూతురు రమాదేవి శనివారం కురవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో విషయంవెలుగులోకి వచ్చింది. చిట్టిబాబు కుటుంబ సభ్యులుకురవి పోలీసులకు



చేసిన ఫిర్యాదు చేసిన వివరాలప్రకారం పోలేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి మధ్యవర్తిత్వంతోచిట్టిబాబును సంప్రదించారు. కిడ్నీ దానం చేస్తే తన ప్రాణం నిలబడుతుందని, అందుకు పరిహారంగా రెండెకరాల భూమి, మూడు గుంటల ఇంటి జాగతో పాటు రూ. 5 లక్షలు సాయం అందజేస్తామని ఒప్పించారు.దీనికి చిట్టిబాబు సరేనని చెప్పడంతో కుటుంబ సభ్యులకు సైతం ఎవరికి తెలియజేయకుండా మధ్యవర్తితో కలిసి హైదరాబాద్ కు వెళ్లాడు. ఆస్పత్రి వివరాలు కూడా తెలియజేయలేదు. ఆపరేషన్ నిర్వహించి చిట్టిబాబు కిడ్నీని అదే గ్రామానికి చెందిన వ్యక్తికి మార్పిడి చేశారు. అయితే కిడ్నీ మార్పిడి క్రమంలో సరైన చికిత్స అందజేయకపోవడంతో కొద్ది రోజులుగా చిట్టిబాబు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. చిట్టిబాబుకు అందజేస్తామని ఒప్పుకున్న మొత్తంలో కేవలం రెండు లక్షలు మాత్రమే అందజేసిన సదరు మధ్యవర్తి, కిడ్నీ పొందిన వ్యక్తి ఇప్పుడు మాట మార్చినట్లుగా కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అమాయకుడైన చిట్టిబాబును ఒప్పించి కిడ్నీ మార్పిడి చేయడమే కాకుండా ఆయనకు సరైన చికిత్స అందించలేదని ఆయన కూతురు రమాదేవి. కురవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. గిరిజనుడైన చిట్టిబాబు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని జరిగిన ఈ కిడ్నీ మార్పిడి వెనుక ఎవరున్నారు...? ఇలాంటి కిడ్నీ మార్పిడులు తండాల్లో ఏమైనా జరుగుతున్నాయా ? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా కేవలం బాధితుడి వాంగ్మూలం ఆధారంగానే కిడ్నీ మార్పిడికి పాల్పడిన సదరు ఆస్పత్రి నిబంధనలు కాలరాసినట్లేనా ? అనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కిడ్నీ రాకెట్ ముఠా అంశం ఇటీవల పెద్ద చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.

## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు కు అభ్యర్థులు,రాజకీయ పార్టీలు సహకరించాలి:ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 01(సాక్ష్యం):
వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సవ్యంగా నిర్వహించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి కోరారు.



శనివారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులతో తన చాంబర్లో సమావేశమై కౌంటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు విధానం, తదితర అంశాలపై తెలియజేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న టేబుళ్లు, చెల్లుబాటు అయ్యే ఓట్లు, కానీ ఓట్ల గుర్తింపు, తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఓట్ల లెక్కింపును నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం సజావుగా జరిగేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్, వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్,అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్: ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 01(సాక్ష్యం ):
సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్



ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు. డిస్కోర్స్ అంటే ఏంటి?అని ప్రశ్నించారు. ఇది గ్రామర్ లో ఒక భాగమని, డిస్కస్ అనే పదం ద్వారా డిస్కోర్స్ అనేది వచ్చిందని, అంశాల పై చర్చను డిస్కోర్స్ అంటారని తెలిపారు. విద్యార్థినులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు పుస్తకాలను ,వార్తా పత్రికలను బాగా చదవాలని, ప్రత్యేకించి సంపాదకీయాలను చదవాలని ఆమె సూచించారు. అలాగే రోమిల్లా థాపర్, ఇందిరాగాంధీ వంటి మంచి ఉన్నతమైన వ్యక్తులు, ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ,కుటుంబానికి చేయూతగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె జర్నలిజం, క్రోమోజోమ్స్, తదితర అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వంటగదిని, డైనింగ్, పరిసరాలను పరిశీలించి వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అపరిశుభ్రత కారణంగా ఏ ఒక్క విద్యార్థిని ఆసుపత్రి పాలు కాకుండా చూడాలని, బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ వాడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కాగా హాస్టల్ కు గ్యాస్ స్టవ్ లు కావాలని ప్రిన్సిపాల్ కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షాహిన్ షేక్,ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ,కస్తూరిబా పాఠశాల భవన నిర్మాణాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాడుగులపల్లి మార్చి01 సాక్ష్యం:
మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని 2





నెలల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని ,కేజీబీవీని తనిఖీ చేశారు. అంతేకాకప్రతిపాదిత తహసిల్దార్, ఎంపీడీవో, కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ గ్రామపం చాయతీ భవన నిర్మాణ పనులను తనిఖీ చేసిన అనంతరం 2 నెలల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు .అలాగే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాడుగులపల్లి సమీపంలోని 257 సర్వే నంబర్లో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాల యాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన 3 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణాలకు గాను 2 రోజుల్లో మ్యాపులతో సహా వివరాలు సమర్పించాలని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాకూబ్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాడుగులపల్లి తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో తిరుమల స్వామి, ఆర్ఐలు రేణుక,నాగయ్య ,పంచాయతీకార్యదర్శి షేక్ ఖాసీం,తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, గడ్డం పురుషోత్తం రెడ్డి, అరూరి నరేష్, ఎరుకలు వెంకన్న తదితరులు ఉన్నారు.

## కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ

### రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయం : సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్

నల్లగొండ మార్చి01 సాక్ష్యం:
నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోనికనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల సామాజిక స్ఫూర్తి కెరటమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేకకార్యాచరణకురూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేస్తున్న కంబాల శివలీలకు హార్థిక ధన్యవాదములు తెలిపారు. రంజాన్ కోట్ల పంపిణీ కార్యక్రమ నిర్వహణ కోసం కంబాల శివలీల తో పాటు సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి- ఆర్ఎంపీ, డాక్టర్ సిహెచ్ లక్ష్మీబాయి, బండమీది పరమేశ్వరి, బాల మాధవి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. కాగా, సుశ్రుత



గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యవహరిస్తున్న కంబాల శివలీల...కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేకకుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నపదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండుటెండల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు, సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం), అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ పూలేవంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ,వహీద్, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ మార్చి01 సాక్ష్యం:
మిర్యాలగూడ పట్టణంలో మునుపెన్నడూ లేని విధంగా అధునాతన టెక్నాలజీతో డాక్టర్ అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ ను శనివారం రోజు ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ల తో పాటు డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ మరియు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు లు మాట్లాడుతూ గతంలో వచ్చిన అన్ని మల్టీ హాస్పిటల్ లా గా కాకుండా ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యధిక వైద్యాన్ని అందించాలి అనే ఆలోచనతో ఇప్పుడు వచ్చినటువంటి డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అత్యాధునిక సేవలు, తక్కువ ఖర్చుతో అందిస్తూ మారుమూల పల్లెలకు ప్రజలకు కూడా నాణ్యమైన సేవలను అందించి మన మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని కోరారు,డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ మిర్యాలగూడ చుట్టుపక్కల ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు మాత్రమే జీవిస్తున్నారని వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని, నమ్మకమైన వైద్యం అందిస్తే ఎల్లప్పుడూ మా సహాయ



సహకారాలు మీకు ఉంటాయని అన్నారు.అంజిరెడ్డి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మరియు విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1977 నుండి మా యొక్క సేవలు పల్నాడు ప్రాంతంలో అందిస్తున్నామని అప్పటి నుంచి ఇప్పటివరకు ఐదు బ్రాంచ్లు లలో నిరుపేదలకు వైద్యం అందిస్తూ మన్ననలు పొందామని,మిర్యాలగూడ నియోజకవర్గం లోని పేదలకు సేవ చేయడమే మా యొక్క హాస్పిటల్ ప్రధాన ఉద్దేశమని,నాణ్యమైన వైద్యంతో అతి తక్కువ ఖర్చుతో పేదలకు



కార్డియాలజీ, న్యూరో సర్జరీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ ,కోక్లియర్ ఇంప్లాంట్ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్యం తో పాటు ట్రామ క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, పల్మనాలజీ, ఇఎన్టి, రేడియాలజీ లాంటి స్పెషాలిటీ వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.ప్రముఖ బోన్ మారో స్పెషలిస్ట్ డాక్టర్ పద్మజాలోకి రెడ్డి మాట్లాడుతూ గతంలో మాదిరిగానే ఈ యొక్క బ్రాంచ్ లో కూడా మంచి సేవలు అందిస్తూ ముందుకు పోవాలని అలాగే ప్రతి ఒక్కరూ డాక్టర్ కోర్స్ తో పాటు డాక్టర్ కు సహాయం అందించే స్టాఫ్ నర్స్, ఈసీజీ లాంటి టెక్నీషియన్ కోర్సులు కూడా నేర్చుకుంటే అందరికీ బాగుంటుందని అలాగే హాస్పిటల్ మేనేజ్మెంట్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అంజిరెడ్డి, సుస్మ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఆర్ లు శ్రవణ్, సత్య, మార్కెటింగ్ మేనేజర్ విజయ్ లతోపాటు ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం, కెమిస్ట్ మరియు డ్రగ్గిస్టుల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

### నిమ్మల నవీన్ రెడ్డి

మాడ్గులపల్లి మార్చి01 సాక్ష్యం:
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా మాడుగుల పల్లి మండలం లోని ముస్లిం సోదరసోదరీమణులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన



ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియలని నిమ్మల నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.

## సదాశివపేట పట్టణంలో మూడు రోజుల క్రితం మహిళ హత్య కేసులో నిందితుడికి రిమాండ్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట :
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎంపీడీవో ఆఫీస్ పక్కన లక్ష్మి అనే మహిళను హత్య చేసిన ఘటన ఈనెల శుక్రవారం చోటుచేస్తుంది సదాశివపేట మండలం నందికొండ గ్రామానికి చెందిన లక్ష్మీ తో చర్మవ భాస్కర్ అనే వ్యక్తికి వివాహేతర సంబంధం ఉంది ఈ క్రమంలో లక్ష్మి కూతురుపై కనబడడంతో ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకోవడంతో మహిళను దారుణంగా హత్య చేశాడు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు



## ఏడుపాయల జాతర ఆదాయం రూ.61.50 లక్షలు

సాక్ష్యం (పాపన్నపేటమార్చ్1)
ఏడుపాయల మహాశివరాత్రి జన జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గోకుల్ ఫంక్షన్ హాల్ లో శనివారం హుండీ లెక్కింపు చేపట్టారు.కాగా ఒడిబియ్యం,కేశఖండనం,ప్రత్యేక దర్శనం,లడ్డు,పులిహోర విక్రయాలతో పాటు 16 రోజుల హుండీ ఆదాయం 24 లక్షల 56 వేల 277 తో కలిపి మొత్తం రూ. 61 లక్షల 50 వేల 237 వచ్చింది.ఇందులో భాగంగా దేవాదాయ శాఖ అధికారి కృష్ణ,రాజా రాజేశ్వరి సేవాసమితి,అన్నమయ్య సభ్యులు ఆలయ సిబ్బంది ఉన్నారు.





## జెన్నారెడ్డి భరత్ చంద్రరెడ్డికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

### దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్

సాక్ష్యం న్యూస్ మార్చి01 దంతాలపల్లి ప్రతినిధి:
మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రరెడ్డి కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత దశాబ్దికాలంగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ మహబూబాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యేలకు,ఎంపిలకి భారీ మెజారిటీ వచ్చేలాగ కాంగ్రెస్ పార్టీకి అహర్నిశలు కష్టపడిన భరత్ చంద్రా రెడ్డి కి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామని సంపెట సురేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న.ఎస్.కె జానీపాషా,దుండి వెంకటేశ్వర్లు,పొన్నోటి బాలాజీ, అనంతుల రామయ్య, గుండగాని సైదులు,రవి,సోమన్న,రాంరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు బండ్లు బోనాలు ఊరేగింపు జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

నర్సాపూర్,మార్చి 01(సాక్ష్యం న్యూస్)

నియోజకవర్గం లోని హత్నూర మండల పరిధిలో ని సాధుల నగర గ్రామంలో గురువారం నాడు మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకొని గురు వారం నాడు శ్రీ మల్లన్న కేతమ్మ కళ్యాణం కనుల పండుగగా జరిగింది ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాదుల నగర్ గ్రామంలో జరిగే శ్రీ మల్లన్న జాతర ఉత్సవాలకు గ్రామ ప్రజలు



ఆదేశాల మేరకు రావడం జరిగింది ఆమె అన్నారు ఈరోజు మన మధ్య గుడి కాడి నర్సింహులు లేకపోవడం చాలా బాధాకరమన్నారు గత జాతరలో నరసింహులు తనను గుడి దగ్గరికి సిసి రోడ్ కావాలని అడిగినందుకు ఇప్పుడు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈసిసి రోడ్డుకు అక్షరాల రూపాయలు ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు ఈ జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు కోపరేట్ సొసైటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి సాధు నగర్ మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ సాదుల నగర్ మాజీ పంచాయతీ వార్డు సభ్యులు వనరి గారి వీరేశం బోయిన మొగులయ్య గడ్డం రామరాజు తలారి భాస్కర్ బి ఆర్ ఎస్ నాయకులు శివశంకరరావు కోపరేట్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ అజ్జు సురేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కడల మల్లేశం కడల కృష్ణ నాగరాజుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..

కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 01, (సాక్ష్యం న్యూస్ ),జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్




దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల , రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బంది కి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్ నీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్ , ఎఫ్ టి ఏ లలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ ను గుర్తించాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## 25 ఏళ్ల తర్వాత అందుబాటులోకి..

ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్):

ములుగు జిల్లా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తర్వాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ . పి.ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉ పాధ్యాయ ఐపీఎస్ సూచనల మేరకు అన్ని విధాలుగా పటిష్ట భద్రత చర్యలు



తీసుకోనీ163 జాతియ రహదారినీ శనివారం ఉదయం ఏటూరు నాగారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్ రోడ్డు మార్గం గేట్లు ఎత్తివేసి తెరవడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ గత 2001లో నక్సల్స్ పోలీస్ స్టేషన్ పై దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఉ ండటంతో మందుపాతర్లను ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేశారు. అప్పటి ఎస్సై, ప్రస్తుత ఏసీపీ కిరణ్ కుమార్ ఎదురుదాడి చేసి విరోచితంగా పోరాడారు. నాటి నుండి నేటి వరకు భద్రత చర్యలలో భాగంగా రోడ్డు మార్గం గేట్లు మూసివేసి దారి మరలించడం . జరిగింది.కాగా, ప్రస్తుతం ఈ రోడ్డు మార్గం 25 ఏండ్ల తరువాత తిరిగి ప్రజలు వాహనదారుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందీ లేకుండా అభివృద్ధి లో భాగంగా తిరిగి నేడు ఇట్టి 163 జాతీయ రహదారిపై గేట్లుఎత్తివేసి ప్రారంభం చేయడం జరిగింది.జాతీయ రహదారిపై మూసివేసిన గేట్లు ఎత్తివేయడం తొ ప్రజలు వాహనదారులు. పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# సదరం కార్డు కొరకు యు డి ఐ డి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

సీఈఓ దివ్య దేవరాజన్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 01,(సాక్ష్యం న్యూస్)

,ప్రత్యేక వైకల్య గుర్తింపు సదరం కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ప్రస్తుతం వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.

ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం



కలిగిన వారు యుడిఐడి యూనిక్ డిజాబ్లిటీ ఐడి కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో సదరం



క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని అధికారులకు సూచించారు.పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలన్నారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్ ఎం ఓ రమేష్ ,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , మార్చి 01, (సాక్ష్యం న్యూస్ )

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఐ డి ఓ

నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష

మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్



సి కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహణపై నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు ,మరుగుదొడ్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని,ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను

ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను, ఎ ఎన్ ఎం లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ కు సూచించారు.

పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 01, (సాక్ష్యం న్యూస్)

గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన చదువు, మెనూ ప్రకారం భోజనంతోపాటు వారి వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా సంబంధిత

తీసుకెళ్లి వైద్యం చేయించాలన్నారు. విద్యార్థికి అనారోగ్యం తీవ్రంగా ఉంటే ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని ఈ విషయాన్ని హెచ్ఎం ద్వారా పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. మీ పరిధిలోని ప్రాథమిక

మందులు వేసుకొనేలా చూడాలన్నారు. పనికిరాని వస్తువులు సంబంధం లేని వస్తువులు ఏవి సిక్ రూములో ఉ ంచకూడదని, పిల్లలు ఎవరైనా ఇంటికి వెళ్లేటప్పుడు వారి తల్లిదండ్రులకు వారి ఆరోగ్య సమస్యల గురించి



హెచ్ఎం వార్డెన్ , ఏఎన్ఎంలు సమన్వయంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఉ మ్మడి ఖమ్మం జిల్లాలోని హెచ్ఎం, వార్డెన్, ఏఎన్ఎం లకు గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం పై తీసుకోవలసిన చర్యలపై ఒకరోజు నిర్వహించిన వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 గంటలు వారు పనిచేస్తున్న చోట ఉండి ప్రతిరోజు పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, అనారోగ్యానికి గురి అయిన పిల్లలను వేరేచోట ఉంచి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల యొక్క వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేయాలని,పాఠశాలల్లో ఉన్న సిక్ రూమ్ శుభ్రంగా ఉండేలా చూడాలని, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను దగ్గర్లోని పీహెచ్సీ కి

ఆరోగ్య కేంద్రాలలో ఉండే డాక్టర్లతో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెచ్ఈఓ లతో కోఆర్డినేషన్ లో ఉంటూ ప్రతినెల విద్యార్థులకు వైద్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని, పాఠశాలల్లో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని, కిషోర బాల బాలికలకు అవసరమైన కౌన్సిలింగ్ మహిళా డాక్టర్లచే ఏర్పాటు చేయించాలని అన్నారు. సిక్ రూమ్ లో తగినంత గాలి వెలుతురు ప్రసరించేలా చూడాలని అన్నారు.ఉపయోగించిన బెడ్లు, బెడ్ షీట్స్ బ్లాంకెట్స్ పిల్లో కవర్స్ మార్పించి ఉతికించి శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించేలా చూసి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దుస్తులు రోజు మార్చుకునేలా చూడాలని, పాఠశాలల్లో శుభ్రమైన మంచినీరు ఎప్పుడూ గదిలో అందుబాటు ఉండేలా చూసి, సిక్ ఉన్న విద్యార్థులు సాత్వికంగా ఆహారం తీసుకొని సమయానుకూలంగా

తెలియజేయాలని, తిరిగి వచ్చిన తర్వాత పిల్లల ఆరోగ్య పరిస్థితి ఎట్లా ఉన్నది గమనించాలని అన్నారు. ఏఎన్ఎంలు మీ దగ్గరలో ఉన్న పీహెచ్సీ నుండి తగినన్ని మందులు తీసుకొని అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు గనక ఇవ్వకపోతే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని, పాఠశాలల్లోని పరిసరాలు వంటగది శానిటేషన్ పరంగా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో పనిచేసే ఎన్ఎంలకు మెడికల్ కిట్లు త్వరలో అందిస్తామని విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యపరంగా మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, విజయలక్ష్మి, ఏ సీఎంవో రమణయ్య, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, హెల్త్ కమాండ్ సెంటర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు, పీహెచ్సీ డాక్టర్లు, ఏఎన్ఎంలు తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామాల్లోమంచినీటి సమస్యను పరిష్కరించాలి

దుర్గ్యాల సుధాకర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 01,(సాక్ష్యం న్యూస్ )

మణుగూరు మున్సి పాలిటీ పరిధిలోని గ్రామాల్లో గత వారం రోజుల నుండి మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని సంబంధిత మునిసిపల్ శాఖ వెంటనే చర్యలు చేపట్టి గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు.

శనివారం ఆయన పలు గ్రామాలను సందర్శించి అనంతరం మునిసిపాలిటీ పరిధిలోని వార్డులలో మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు .అధికారులకు ఈ విషయాన్ని ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఎండాకాలం ప్రారంభం కాకముందే ప్రజలకు మంచినీరు అందడం లేదని, ప్రజలు పంపునీటిపైనే ఆధారపడి ఉన్నారని,మంచి నీరు రానపుడు ట్యాంక్ ల ద్వారా అందించాలని తెలిపారు. రెండు రోజుల క్రితమే మంచినీళ్లు వస్తాయని చెప్పి నేటి కూడా మంచినీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటేశ్వర్లు, రాయల భిక్షం, కార్యవర్గ సభ్యులు ఆదరణ తోట రమేష్, కన్నెబోయిన ప్రసాద్, పోశెట్టి సంపత్ , తదితరులు ,పాల్గొన్నారు.

## చిన్న గొట్టిముక్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

**ముఖ్య అతిథులుగా ఎంఈఓ బుచ్చా నాయక్!!**

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయు లుగా కొనసాగారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తమ విధులను చక్కగా నిర్వహించి పాటలను చక్కగా బోధించారు. డి ఈ ఓ గా వరలక్ష్మి, ఎంఈఓ గా భరత్, ప్రధానోపాధ్యాయులు దేవులా నాయక్, మరియు వివిధ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల ఎంఈఓ హాజరైనారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందుమతి, సుబ్బారెడ్డి, నారాయణ గౌడ్, చిన్న గొట్టుముక్ల విద్యార్థిని విద్యార్థులు తదితరులు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు : నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ మార్చి01 సాక్ష్యం:

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావుశుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియలని నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు.



## పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

**వెంకటాపూర్(రామప్ప) మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్**

ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్)
బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా.వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం ఒక ప్రకటన లో కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని అన్నారు. అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగాడని తెలిపారు. అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లా లో అశోక్ కార్యకర్తలకు అండగా ఉన్నాడని, ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికీ అండగా ఉండటం తో పాటు వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు కంటికి రెప్పల కాపుడుకున్న గొప్ప వ్యక్తి అశోక్ అని పేర్కొన్నారు. బీసీ కోటాలో అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని ఆయన కోరారు.



## పెరాలిసిన్ పెషేంట్ కి ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు

**అండగా నిలిచిన తెలంగాణ రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్**

ములుగు ప్రతినిధి మార్చి 01 (సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా ఏటూరు నాగారం శ%శీ%కరాజుపల్లి గ్రామానికి చెందిన పొలం సురేష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా పెరాలిసిన్ తొ బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు పెషేంట్ కి ఆర్థిక సహాయం



కాంగ్రెస్ పార్టీ నాయకులుమంత్రి సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,సూచనల మేరకు అందించారు. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచనలమేరకు, శంకరాజుపల్లి గ్రామానికి చెందిన పోలం సురేష్ గత ఆరు నెలలు గా పెరాలిసిన్ వ్యాధి సమస్యతో బాధపడుతూ వైద్యానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ యూత్ అధ్యక్షులు%ు%తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ స్పందించి శంకరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తాటి నీలాద్రి ఆధ్వర్యంలో 8500/-రూ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎల్లవేళలు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుము లక్ష్మయ్య, పోలం వెంకటేష్, బాసాని రాకేష్, జాడి రమేష్, వాసం రాంబాబు, బొడ్డు ముకుందరావు, అనుము సంపత్, రెడ్డి లక్ష్మీనారాయణ, ఆత్కూరి నేతాజీ, ఆత్కూరి ఎల్లయ్య, మెకానిక్ శివాజీ, దుర్గం అర్జున్, రెడ్డి గణేష్, చింత మహేష్, అనుము శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరాలిసిన్ పెషేంట్ కి ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు

**అండగా నిలిచిన తెలంగాణ రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్**

ములుగు ప్రతినిధి మార్చి 01 (సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా ఏటూరు నాగారం శ%శీ%కరాజుపల్లి గ్రామానికి



చెందిన పొలం సురేష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా పెరాలిసిన్ తొ బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు పెషేంట్ కి ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులుమంత్రి సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,సూచనల మేరకు అందించారు. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచనలమేరకు, శంకరాజుపల్లి గ్రామానికి చెందిన పోలం సురేష్ గత ఆరు నెలలు గా పెరాలిసిన్ వ్యాధి సమస్యతో బాధపడుతూ వైద్యానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ యూత్ అధ్యక్షులు%ు%తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ స్పందించి శంకరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తాటి నీలాద్రి ఆధ్వర్యంలో 8500/-రూ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎల్లవేళలు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుము లక్ష్మయ్య, పోలం వెంకటేష్, బాసాని రాకేష్, జాడి రమేష్, వాసం రాంబాబు, బొడ్డు ముకుందరావు, అనుము సంపత్, రెడ్డి లక్ష్మీనారాయణ, ఆత్కూరి నేతాజీ, ఆత్కూరి ఎల్లయ్య, మెకానిక్ శివాజీ, దుర్గం అర్జున్, రెడ్డి గణేష్, చింత మహేష్, అనుము శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంజీరాలో మునిగి ఇద్దరు మృతి

మెదక్,మార్చి1: మెదక్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు మంజీరా నదిలో మునిగి ఇద్దరు మృతి చెందారు. కొల్చారం మండలం పోతంశెట్ పల్లి శివారులో రెండో బ్రిడ్జి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఏడుపాయల జాతరకు వచ్చిన నలుగురు యువకులు స్నానం కోసం నదిలోకి దిగారు. దీంతో.. ఇద్దరు నీట మునిగిపోగా, మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. వీరంతా హైదరాబాద్ ఇందిరా నగర్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఏడుపాయల జాతరకు వచ్చిన నలుగురు యువకులు. తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా నదిలోకి స్నానానికి దిగారు. నదిలో మునిగి పోయిన వారిలో కృష్ణ (20), షాహా (21) ఉన్నారు. ప్రమాదవశాత్తు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు.

# పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమాల ద్వారా మాత్రమే సాధ్యం

**డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపు**

హైదరాబాదు, మార్చి 01(సాక్ష్యం న్యూస్)
ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి %ా%. రాజేష్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాదులోని బోరబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పర్యావరణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర గారు మాట్లాడుతూ కాలుష్యం నుంచి మానవ సమాజం ఇప్పటికైనా కళ్లు తెరవాలి ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు దేశానికి సేవ చేయాలన్న వైవానికి దగ్గర అవ్వాలన్న పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యమవుతుంది అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజు ఉదయం లేవడం దగ్గర నుంచి ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని మనం తినే ఆహార పదార్థాలను ప్లాస్టిక్ డబ్బాలలో తీసుకొచ్చుకోవద్దని ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లో నీళ్లు తాగొద్దని దాని మూలంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి రోజు దేశంలో సగటున 26 వేల నుంచి 30 వేల వరకు జనాలు చనిపోతా ఉ న్నారు.ప్రపంచంలో యుద్ధాల మూలంగా చనిపోయిన జనాభా కన్నా కాలుష్యం మూలంగా చనిపోతున్న జనాభానే ఎక్కువ అని మనకి అనేక నివేదికలు చెబుతున్నాయి ముఖ్యంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మన దేశంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం ప్రభుత్వాలకు రాజకీయ నాయకులకు పర్యావరణం పట్ల పూర్తిగా బాధ్యత లేకపోవడం ప్రకృతిని ప్రకృతి సంపదని అమ్మిన వాళ్లు దోచుకునే వాళ్లు మాత్రమే నేడు రాజకీయాల్లో ఉండడం మూలంగా ప్రజల జీవితాలు చిందర వందరం అవుతున్నాయి అందరికీ ఉచితంగా ఇవ్వవలసిన స్వచ్ఛమైన నీరు నేడు ప్లాస్టిక్ డబ్బాలలో డబ్బులు ఇచ్చి కొనుక్కొని రోగాలు కొనితెచ్చుకుంటున్నారు ఢిల్లీ ముంబై హైదరాబాద్ లాంటి మహానగరాలు నేడు స్వచ్ఛమైన గాలి దొరకగా అనేక రకాల శారీరక మానసిక రోగాలకు ప్రజలకు గురవుతున్నారు. వారు సంపాదిస్తున్న సంపాదనలో 50 శాతం సంపాదన హాస్పిటల్ కి ఖర్చు చేయాల్సిన దయనీయమైన స్థితిలో నేడు మానవ సమాజం ఉన్నది అనేక రకాల క్రిమిసంహారకాలు వాడడం మూలంగా ఆహార పదార్థాలు పూర్తిగా విశతుల్యమైపోతున్నాయి.చివరికి మంచి ఆహారం తినకపోవడం మూలంగా స్వచ్ఛమైన ఆలోచనలు కూడా రాక మనుషులు రోజు మందులతో జీవించాల్సిన దౌర్భాగ్యం దాపురించింది వీటి నుంచి విద్యార్థులు మహా ఉ ద్యమాన్ని నిర్మించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధి గా పాల్గొన్న ప్రపంచ పర్యావరణ కార్యవర్గ సభ్యులు టాక్స్ ఫైలింగ్ ఇండియా కంపెనీ సీఈవో శ్రీనివాస్ చెల్లూరి గారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఆవిర్భావం నుంచి ఈ రోజు వరకు కూడా లక్షలాది మంది విద్యార్థులను ఉపాధ్యాయులను సేవ్ నేచర్ సేవ్ అవర్ ఫీచర్ పేరు మీద ప్లాస్టిక్ వాడొద్దు గుడ్డ సంచులేముద్దు అన్న నినాదంతో ప్లాస్టిక్ దాని అనర్థాల మీద వందలాది అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరిలో ప్రాథమిక స్థాయిలో చైతన్యాన్ని కల్పించి ప్రతిరోజు జీవితంలో పర్యావరణాన్ని పరిరక్షించడం దేవుని సంరక్షించిన విధంగా దేవుని ప్రతిరూపమే పర్యావరణం ప్రకృతి లేకపోతే ఈ భూమి మీద జీవజాతి లేదు జీవజాతి లేకపోతే




మానవజాతి కి మనుగడలేదు అన్ని మతాల గ్రంథాల సారాంశం ప్రకృతి నిజమైన దైవం ప్రకృతిని కాపాడుకోవడం అంటే దేవుని కాపాడుకోవడం దేవుని కాపాడుకుంటే మనమందరం ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధి డాక్టర్ ఏ జోత్స్నరావు మాట్లాడుతూ పాఠ్యాంశాలలో పర్యావరణ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యమైన అంశంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు ప్రతి విద్యార్థి తన విద్యార్థి జీవితంలో కనీసం 10 మొక్కలు నాటి వాటిని సంరక్షించి భూమాతకు వెచ్చదనాన్ని తగ్గించి ప్రకృతి ప్రేమికులుగా ప్రకృతి పుత్రరాలుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు డి దయానందరావు గారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరం అంటే సరస్సుల నగరం హైదరాబాద్ నగరం అంటే పార్కుల నగరం కాని అది ఒకప్పటి మాట నేడు హైదరాబాద్ నగరం అంటే పూర్తిగా మారిపోయింది కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా తయారైంది మూసిలో నీళ్లు నేడు తాగడానికి కాదు కదా చూడడానికి కూడా పనికిరాని విధంగా తయారయ్యాయి ఎంతో అందమైన హుస్సేన్ సాగర్ నేడు ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన సరస్సుగా అనేక రకాల మందుల ఫ్యాక్టరీల వ్యర్థాలను విచ్చలవిడిగా శుద్ధి చేయకుండా వదలడం మూలంగా నేడు హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు హుస్సేన్ సాగర్ లో ఉన్న జీవజాతి పూర్తిగా దెబ్బ తిన్నది వీటన్నిటిని విద్యార్థులు కాపాడుకోవాలి ముఖ్యంగా ప్రభుత్వాలు విద్యార్థులను పర్యావరణ పరిరక్షణ వారదులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల గీతా గారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఉద్యమంలో విద్యార్థులు మేధావులు ఉ పాధ్యాయులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దైవభక్తి దేశభక్తి లక్ష్యాలతో పనిచేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థ లాంటి గొప్ప సంస్థతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ముఖ్యంగా నేను చదివిన పాఠశాలలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించడం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు తేజ, బన్నీ యాదవ్ ,మీనాక్షి గారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంటకు నీరు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్.**

ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్)
ప్రతి పంటకు నీరు అందించడమే ప్రజా



ప్రభుత్వం లక్ష్యంని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు శనివారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు. ములుగు మండలం పత్తిపల్లి గ్రామ ఏదర్ల చెరువు ఆయకట్టు రైతులకు,అలాగే రంగాయ చెరువు ఆయకట్టు రైతులకు యాసింగి పంట పండించడానికి నీరు సరిపోవడం లేదని ఇటీవలే రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కి విన్నపించడం జరిగింది వారి విన్నవించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ తో చర్చించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ని ఇరిగేషన్ అధికారులను స్థానిక తాసిల్దార్ ని ఆయా చెరువు ఆయకట్టు రైతులతో మాట్లాడి వారిని సమన్వయం చేసి ఎవరైతే యసింగి పంట వేసుకున్నారో ప్రతి ఎకరానికి నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులతో కలిసి ఆయా చెరువు ఆయకట్టు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు నీరు అందించడమే లక్ష్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులను ఆదేశించారు అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ,ఇరిగేషన్ ఈ ఈ అధికారులు,స్థానిక తాసిల్దార్, ఆర్ ఐ, జే .ఈ అధికారులు ,శిక్షపతి.లక్కీ ,రమేష్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు దారవత్ సారయ్య రైతులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు ప్రతినిధి మార్చి 01 (సాక్ష్యం న్యూస్):
ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రాన్స్‌రూరల్ క్వాల్యూం విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని



6 మండలాలలోని 20 పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని బాలబాలికలకు ఉన్నంత చదువు మరియు కెరీర్ యొక్క ప్రాముఖ్యతను వివరి%ీ%చడం జరిగింది. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సీ బుల్ ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ ఫ్యూల్ నేహా రానా, ప్రతినిధులు మరియు టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం

ములుగు ప్రతినిధి మార్చి 01 (సాక్ష్యం న్యూస్)
నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది. ఇచ్చట ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరుగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరిండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో ఈ రోజు సందర్శించి , కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్నార్జి భాను, ఆర్గనైజర్లు వెల్లంద సురేష్, గాలి విక్రమ్ లు మరియు కేరళ బృందం పాల్గొన్నారు.




## ప్రతి దివ్యాంగుడికి యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
- **నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు**
- **సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి**
- **మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి**
- **నూతనంగా యూ.డి. ఐ.డి కార్డులు జారీ**
- **యూ.డి.ఐ.డి కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగ పడతాయి**
- **యూనిక్ డిజేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ములుగు ప్రతినిధి మార్చి 01(సాక్ష్యం న్యూస్)
ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.
శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.
వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏపీఎం, ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దివ్యాంగుని యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు



సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉ న్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. సదరం సర్టిఫికెట్ నుంచి యు.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యు డి ఐ డి కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యు డి ఐ డి కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ డిజెబిలిటీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, ర్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో చేయూత పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉ ంటుందని పేర్కొన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరం జరిగిన వందరోజుల్లోనే శిక్ష అమలు

- అదే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నది
- శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలకు మెడల్స్
- ఓలీస్ ఉ ద్యోగం అంటేనే బాధ్యత అన్న హోంమంత్రి అనిత

అనంతపురం,మార్చి1(సాక్ష్యం): నేరం జరిగిన వంద రోజుల్లో శిక్ష అమలు చేయడమే లక్ష్యం అని హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. శనివారం అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇండోర్, అవుట్ డోర్ విభాగాల శిక్షణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎస్సైలను మెడల్, సర్టిఫికెట్, చీఫ్ మినిస్టర్ పిస్టల్ తో మంత్రి అనిత సత్కరించారు. సివిల్ విభాగం ఫైరింగ్ లో ప్రతిభ చాటిన ఎస్సైలను సత్కరించారు. సివిల్ విభాగంలో ప్రతిభ చాటిన విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఏపీఎస్పీ విభాగాల్లోని ఇండోర్, అవుట్ డోర్,ఆల్ రౌండ్ ప్రతిభ కనబరచిన ఎస్సైలను అభినందించారు. ప్రజలు, పోలీసుల భాగస్వామ్యంతో లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ప్రజల భద్రత విషయంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని చెప్పారు. 394 మంది ఎస్సైలు శిక్షణ పూర్తి చేసుకోవడం హోంశాఖకు అదనపు బలం అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొని కష్టాలను లెక్కచేయకుండా అత్యుత్తమ ప్రతిభ చాటిన అందరికీ అభినందనలు తెలిపారు. ' మీ కుటుంబ సభ్యురాలిగా మీరు సాధించిన విజయంపట్ల గర్విస్తున్నా ' అని చెప్పారు. పోలీస్ శాఖలో ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి పోలీస్ తన తోబుట్టువుతో సమానం అని అన్నారు. ఆర్మీ, పోలీస్ విభాగాలకు పంపే కుటుంబాల త్యాగం అనిర్వచనీయమని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే పోలీసులందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఖాకీ చొక్కా వేసుకోవడం గర్వంతో పాటు బాధ్యత అని చెప్పారు. ప్రజలకు కష్టమొస్తే దేవుడి తర్వాత పోలీసుల దగ్గరకు వస్తారని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని సైబర్ నేరాలను అరికట్టాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారిలో 97మంది మహిళా ఎస్సైలు ఉండడం పట్ల గర్వపడుతున్నా నని అన్నారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. దాడి, వేధింపులు జరిగిన వంద రోజుల్లో శిక్షపడే వ్యవస్థను తీసుకువస్తామని వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ను నెలకొల్పుతామని మంత్రి అనిత అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో లక్ష కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ప్రకటించారు. ఏఓబీ సరిహద్దుల్లోని వేల ఎకరాల గంజాయి సాగును ప్రక్షాళన చేశామన్నారు. పోలీసుల సంక్షేమంపై ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్ కి 2 డ్రోన్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతలు ఎంతో ముఖ్యం

- ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తున్నాం
- నెల్లూరులో మంత్రి నారాయణ వెల్లడి

నెల్లూరు,మార్చి1(సాక్ష్యం):
రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతలు ఎంతో ముఖ్యం.. దానిపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని మంత్రి నారాయణ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేస్తామని తేల్చి చెప్పారు. నెల్లూరులో వివిద శాఖల అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలపై కక్ష సాధింపుతో వ్యవహరించారు.. అందులో నేను కూడా బాధితుడినే అన్నారు. కానీ, ఇప్పుడు తప్పులు చేసిన వారిపైనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది చెప్పారు. గతంలో మాదిరిగా అర్ధరాత్రి అరెస్టులు



చేయడం లేదన్నారు. కొన్ని రోజులు ఆగితే అన్నే వస్తాయి.. తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తారు.. ప్రతిపక్ష హోదా లేని వాళ్ళు మాట్లాడుతున్నారు అంటూ మంత్రి నారాయణ విమర్శలు గుప్పించారు. ఇక, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపొందించామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మున్సిపాలిటీలకు వివిధ రకాలుగా వచ్చే ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికే వెచ్చిస్తామన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది.. గత ప్రభుత్వ హయాంలో నిధులన్నీ సీఎఫ్ఎంఎస్ కు వెళ్ళేవి.. దీని వల్ల చిన్న పనులకు కూడా ఇబ్బంది పడ్డారు.. 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా దారి మళ్లించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ఇళ్లకూ మంచి నీటి కుళాయిని ఇస్తాం.. మూడేళ్ళలో ఈ పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించింది అని వెల్లడించారు. తమ ప్రభుత్వం దాన్ని గాడిలో పెడుతుంది.. మరో ఆరు నెలల్లో అభివృద్ధి ఊపందుకుంటుంది అని నారాయణ చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం మున్సిపల్ నిధులను గుప్పిట్లో పెట్టుకుని విడుదల చేయని కారణంగా బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖకు బ్జడెట్‌లో చూపిన రూ.13,862 కోట్లలో రూ.6 వేల కోట్లు రాజధాని ప్రాంత అభివృద్ధి సాధికార సంస్థ (సీఆర్‌డీఏ)కు కేటాయించినట్లుగా మంత్రి పేర్కొన్నారు. 'రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడం లేదు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా దీనికి వినియోగించడం లేదు. వారిపై ఎలాంటి భారం లేదు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీబీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయి. రాజధాని నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.48 వేల కోట్ల విలువగల పనులకు టెండర్లు పిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మార్చి 10న టెండర్లు తెరుస్తాం. కరకట్టపై నాలుగు వరుసల మార్గంగా నిర్మిస్తున్నాం. త్వరలోనే దానికి టెండర్లు పిలుస్తాం అని మంత్రి వివరించారు. 'వైకాపా ప్రభుత్వం కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. పట్టణాల్లో తాగునీటి సరఫరా కోసం అమృత్ పథకంలో కేంద్రం ఇచ్చిన రూ.8,500 కోట్లను గత ప్రభుత్వం ఖర్చు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఇవ్వకపోవడమే దీనికి కారణం. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు 2019 ఫిబ్రవరిలో తాగునీటి ప్రాజెక్టుల పనులకు రూ.5,350 కోట్లు మంజూరు చేస్తే ...రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా ప్రాజెక్టు నిలిచిపోయింది. స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చిన రూ.2,800 కోట్లనూ ఖర్చు చేయలేదు. ఇందుకు తగిన ఆర్థిక ప్రణాళిక లేకపోవడమే కారణం. ఇలాంటి అనేక సమస్యలను అధిగమిస్తూ ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నాం' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు. 'రాజధానిలో జడ్జిలు, మంత్రుల నివాసాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు చేస్తున్నట్లుగా వైకాపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవంగా రూ.4,382 ఖర్చు చేస్తున్నాం. ఇంజినీర్ల కమిటీ సూచనల మేరకే ధరలు నిర్ణయించాం. కాంట్రాక్టర్లకు మేలు చేసేలా ఎక్కడా వ్యవహరించలేదు. జడ్జిలు, మంత్రుల బంగ్లాల నిర్మాణానికి అన్ని వసతులతో కలిపి రూ.492.30 కోట్లు ఖర్చు చేస్తున్నాం' అని మంత్రి వివరించారు.

# రాష్ట్రం నెత్తిన పదిలక్షల కోట్ల అప్పు

**రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ**

**అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం**

**సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాం**

**జిడి నెల్లూరులో సిఎం చంద్రబాబు నాయుడు**

చిత్తూరు,మార్చి1(సాక్ష్యం):
రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అడవి పందులు పొలాల్లో పడి ధ్వంసం చేసినట్లు రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ చేశారు. గడిచిన ఐదేళ్లు ప్రజలు అనేక బాధలు పడ్డారు.. మా ప్రభుత్వం అప్పు కోసం ప్రయత్నిస్తే.. ఏపీకి రుణాలు ఇచ్చే పరిస్థితి లేదంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. మేము ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తున్నాం.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం.. ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం.. ఈ ఏడాది రూ. 3 లక్షల కోట్ల బ్జడెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఒక వైపు అప్పులకు వడ్డీ కడుతూనే.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగించా ల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా కల్లు గీత కార్మికునికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం



మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం పెన్షన్లను రూ. 3 వేలు చేసింది.. మేము వచ్చి రాగానే పింఛన్లను రూ. 4 వేలకు పెంచామని సీఎం అన్నారు.లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నా నన్నారు. గత ఐదేళ్లలో లేని సంతోషం ప్రజల్లో కనపడుతోంది. నెలకు 8 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. తలసేమియా, డయాలసిస్ రోగులకు నెలకు 10 వేలు ఇస్తున్నాం. నెలకు 2800 కోట్లు, ఏడాదికి 33 వేల కోట్లు ఇస్తున్నాం. జీడీ నెల్లూరులో తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిన ఇద్దరు ఆడ పిల్లలను ఆదుకొనేందుకు చర్యలు తీసుకున్నాము. పిల్లల అమ్మమ్మకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆదేశించానని అన్నారు. చిన్న పిల్లల పేరుతో 2 లక్ష ల ఫిక్స్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వాన్ని మీ అర చేతిలోకి తెచ్చాంమని సీఎం అన్నారు. 9371 కోట్లు ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నాలుగు నెలల్లో 20 వేల కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు చేశామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో ఉద్యోగుల రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చామన్నారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం. పోలవరం నిర్మాణాలను వేగవంతం చేశాం. రైతులకు రాయితీతో సౌర విద్యుత్ ఉత్పత్తి కి అవకాశం కల్పిస్తాం. కుసుం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్య ఘర్ పథకంతో ఉచితంగా కరెంట్ వచ్చే అవకాశం ఉంటుంది. సాంకేతికను ప్రజలు అలవర్చుకోవాలి. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు నేనే పెట్టాను అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మగవాళ్ళ తాగేసి అప్పుడప్పుడూ బాధ్యత మరచినా? మహిళలు కుటుంబ బాధ్యతను తీసుకొంటున్నారని తెలిపారు. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా గత వైకాపా పాలనలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది. ఆ దారుణాలను ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు' అని తెలిపారు.'ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కన్పిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటికెళ్లి పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం. కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. తీవ్ర వ్యాధులతో కదల్లేని వారికి రూ.15వేలు ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంపద ఎలా సృష్టించాలి అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం. కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది. రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు వేస్తున్నాం. ప్రజలు మెచ్చుకునేలా మెరుగైన పరిపాలన అందిస్తాం అని వివరించారు. జూన్‌లోగా డీఎస్సీ భర్తీ పక్రియ పూర్తిచేస్తాం. అవసరమైన చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. మీ భూముల పత్రాలపై రాజముద్ర ఉండాలని కానీ.. నేతల ఫొటోలు కాదు. 'తల్లికి వందనం' పేరుతో ఒక్కొక్కరికీ రూ.15వేలు అందజేస్తాం. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అందిస్తాం. మే నెలలో ఆ నిధుల విడుదల చేస్తాం. త్వరలోనే రైతులకు, మత్స్యకారులకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేస్తాం. ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తాం.. లేకుంటే మాయమాటలు చెప్పను' అని సీఎం అన్నారు.

# తప్పుచేస్తే చట్టం నుంచి తప్పించుకోలేరు

**స్క్రిప్టు ఎవరిదైనా అనుభవించాల్సింది పోసానియే**

**గోరంట్ల మాధవ్ నోరు అదుపుతో పెట్టుకుంటే మంచిది**

**అనంతలో హోంమంత్రి వంగలపూడి అనిత**

అనంతపురం,మార్చి1(సాక్ష్యం):
తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని పేర్కొన్నారు. అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరేడ్ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైకాపా నేత, నటుడు పోసాని కృష్ణమురళి గతంలో అత్యంత దారుణంగా మాట్లాడినందుకే కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో పోసాని మాటలను సమర్థించే వాళ్లు ఒక్కరైనా ఉన్నారా? అంతర్యుద్ధం గురించి మాట్లాడే గోరంట్ల మాధవ్.. తమ పార్టీలో జరుగుతున్న అంతర్యుద్ధం గురించి ముందు ఆలోచించాలి. ఇప్పటికైనా నోటిని అదుపులో పెట్టుకోవాలని గోరంట్ల మాధవ్‌ను హెచ్చరిస్తున్నా. నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటే కుదరదు. ఇక్కడ ఉన్నది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వం. ఏది పడితే అది మాట్లాడటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. రెడ్ బుక్ ప్రకారం మేం ముందుకెళ్తే వైకాపా నేతలెవరూ రోడ్లపై తిరగలేరు. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయి. కక్షపూరిత రాజకీయాలు చేయడం లేదు. అలా అని తప్పు చేసిన వాళ్లని ఉపేక్షించేది లేదు. చేసిన తప్పులకు శిక్ష నుంచి ఎవరూ తప్పించుకోలేరు. పోసానికి స్క్రిప్ట్ ఎవరిచ్చినా.... అనుభవించేది ఆయనే కదాని అన్నారు.వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమిలో అంతర్యుద్ధం



లేదని.. వైసీపీలో అంతర్యుద్ధం రాకుండా ఆ పార్టీ నాయకులు చూసుకోవాలని హితవుపలికారు. నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటే కుదరదని... ఇక్కడ ఉన్నది వైసీపీ ప్రభుత్వం కాదు.. ఎన్డీయే ప్రభుత్వమన్నారు. వాక్ స్వాతంత్ర్యం ఇచ్చారు కదా అని ఏది పడితే అది మాట్లాడం కుదరదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. రెడ్ బుక్ ప్రకారం తాము ముందుకెళ్తే వైసీపీ నేతలెవరూ రోడ్లపై తిరగలేరంటూ వార్నింగ్ ఇచ్చారు. పోసాని కృష్ణ మురళిపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయని తెలిపారు. కక్షపూరిత రాజకీయాలు చేయడం లేదని.. అలా అని తప్పు చేసిన వాళ్ళని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చేసిన తప్పుకు శిక్ష నుంచి తప్పించుకోలేరని తేల్చిచెప్పారు. పోసానికి స్క్రిప్ట్ ఎవరిచ్చినా.... అనుభవించేది రాజానే అని అన్నారు.

మా కూటమిలో ఎలాంటి అంతరుద్యం లేదు.. వైసీపీలో అంతర్యుద్ధం రాకుండా ఆ పార్టీ నాయకులు చూసుకోవాలి అని చురకలు అంటించింది. నోటికొచ్చినట్టు మాట్లాడతామంటే కుదరదు.. ఇక్కడ ఉన్నది వైసీపీ ప్రభుత్వం కాదు.. ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. వాక్ స్వాతంత్ర్యం ఇచ్చారు కదా అని ఏది పడితే అది మాట్లాడం కుదరదు.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. కక్షపూర్తి రాజకీయాలు చేయడం లేదు? అలా అని తప్పు చేసిన వాళ్ళని ఉపేక్షించేది లేదన్నారు. చేసిన తప్పుకు శిక్ష నుంచి తప్పించుకోలేరు.. పోలీస్ శాఖలో 900 కోట్లు గత అయిదేళ్లలో బకాయి పెట్టారని.. అవన్నీ తాము తీరుస్తున్నామన్నారు. ఇంతవరకు ఏపీకీ అప్పా లేదని... గ్రే హౌండ్స్ బెటాలియన్ లేదని చెప్పారు. త్వరలో అప్పాకు భూమి పూజ చేస్తామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం పోలీసులకు రూ.900 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లింది. కూటమి అధికారంలోకి వచ్చాక దాదాపు రూ.250 కోట్ల బకాయిలు చెల్లించాం. అమరావతిలో ఉందన్న ఒకే ఒక కారణంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం గోడలకే పరిమితం చేసింది. గత ప్రభుత్వ పాపాలను ఒక్కొక్కటిగా సరిచేస్తూ వస్తున్నాం. హోం శాఖలో సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవమే. త్వరలోనే నియామకాలు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూస్తాం అని మంత్రి అనిత పేర్కొన్నారు.

## బడ్జెట్‌లో సూపర్ సిక్స్‌కు నిధులేవీ

**మాజీ ఎంపి మార్గాని భరత్ విమర్శలు**

అమరావతి,మార్చి1(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు మ్యాటర్ ఎక్కువ.. మిాటర్ తక్కువ అని మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలకు అనుగుణంగా బడ్జెట్ ఎందుకు రూపొందించలేకపోయారు అని ప్రశ్నించారు. గత బ్జడెట్లో ప్రవేశ పెట్టిన అన్నదాత సుఖీభవ పథకంలో 20 వేల రూపాయలు రైతులందరికీ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదు అని క్వశ్చన్ చేశారు. 50 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలంటే 11 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.. మిారెంత కేటాయించారు అని మాజీ ఎంపీ భరత్ అడిగారు. ఇక, తల్లికి వందనం పథకంలో భాగంగా ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం స్టూడెంట్స్ వరకు ఉన్న 87 లక్షల మంది విద్యార్థులకు .. 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అని మాజీ ఎంపీ భరత్ రామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం కేవలం 9400 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.. ఎవరికి కోత విధిస్తారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు.. నిరుద్యోగ భృతి ఎక్కడ.. దావోస్ లో ఒక్క రూపాయి అయినా పెట్టుబడులు సాధించారా అని మండిపడ్డారు. మహారాష్ట్ర ప్రభుత్వం 61 ఎంవోయూలు చేసుకుంది.. పక్కనే తెలంగాణలో 20 ఎంవోయూలు చేసుకున్నారు.. 1,61,000 కోట్లు రూపాయలు పెట్టుబడి సాధించారు అని మార్గాని భరత్ రామ్ అన్నారు.

# బడ్జెట్ అంచనాల్లో కోతలే తప్ప నిధులు ఏవీ

**లబ్దిదారులు, సంక్షేమ పథకాల్లో కోతపెట్టే ప్రమాదం**

**ప్రజా ప్రాధాన్యతతో అంచనాలు మార్చాలి**

**పోలవరం నిర్వాసితులకు తక్కువ కేటాయింపు**

**సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు**

విజయవాడ,మార్చి1(సాక్ష్యం):
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజలకు ప్రాధాన్యత లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని తెలిపారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని అన్నారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని, ఇలాంటి లెక్కలు ప్రజలను మోసం చేయడానికి తప్ప మరొకటికాదని విమర్శించారు. రూ.15 వేల కోట్ల సొంత పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని అన్నారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని రాఘవులు నిలదీశారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి రూ. 57 వేల కోట్లకు పెరుగుతుందని తెలిపారని, 15 ఏళ్లలో ఐదువేల కోట్ల రూపాయలు ఎప్పుడూ పెరగలేదని వివరించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతున్నట్లు లెక్కల్లో చూపించారని గతంలోనూ ఇలా పెంచి చూపించడం సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడానికి కాదా ? అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకంలో బ్జడెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని విమర్శించారు. అంటే లబ్దిదారుల్లో కోత పెట్టడం, సంక్షేమ పథకాలు కుదించడం, లేదా బకాయిలు పెట్టడం వంటి చర్యలకు దిగుతారని అన్నారు. మహిళల నిధులు లేవని, యువతకు ఉపాధి లేదని అన్నారు. మొదటి సంతకం పెట్టిన డిఎస్‌సి ని మళ్లీ వాయిదా వేసిన ప్రభుత్వం వర్గీకరణను సాకుగా చూపడం సరికాదన్నారు. మొత్తం ఉద్యోగాలు ఎగ్గొంటేందుకు సాకుగా దీన్ని ఉపయోగించుకుంటున్నారని రాఘవులు ఆరోపించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బ్జడెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం ద్వారా కడుపునింపే మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పోలవరానికి



ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని తెలిపారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపై బడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవా కూడా కేటాయింపులు సరిగా లేవని అన్నారు. రూ.1400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని, అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, అంతేకాదని కోస్తా సహా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని?. అయినా బ్జడెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని రాఘవులు ధ్వజమెత్తారు. ఐదేళ్లు వాళ్లు దోచుకున్నారు, ఇప్పుడు మేము దోచుకుంటామనే విధంగా ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో వాటాను పెంచాలని బ్జడెట్లో ఎక్కడా కేంద్రాన్ని కోరలేదని అన్నారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు 32 శాతం వాటా ఇస్తోందని, దీన్ని 50 శాతానికి పెంచాలని అలా చేయకుండా రాష్ట్రాలను మోసం చేస్తుంటే నిధులు ఇవ్వాలని బ్జడెట్లో ప్రస్తావించకపోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కేంద్రం 50 శాతం వాటా రాష్ట్రాలకు ఇస్తే ఎపిలో చాలా వరకూ సమస్యలు తీరుతాయని చెప్పారు. అయినా రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నా దాని గురించి మాట్లాడకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో బ్జడెట్‌ను సవరించి నిధులు కేటాయింపులు చేయాలని రాఘవులు కోరారు. మూలధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, గత ప్రభుత్వంలోనూ ఇదే పద్ధతి అనుసరించారని రాఘవులు అన్నారు. పి 4 పేరుతో పేదవాళ్లను ధనవంతులు దత్తత తీసుకునే కార్యక్రమం పెట్టారని, అక్కడ ఒక 'పి' ఎగిరిపోయిందని తెలిపారు. రూ.20 వేల కోట్లు వయబులిటీగ్యాప్ ఫండిరగ్ పేరుతో మరో 'పి'ని ఎత్తేశారని అన్నారు. మొత్తంగా పి4 పేరుతో ప్రభుత్వం ప్రజల బాధ్యత నుండి తప్పుకునే కార్యక్రమం చేస్తోందన్నారు. పైగా వయబులిటీ గ్యాప్ ఫండిరగ్‌కు రూ.20 వేల కోట్లు కేటాయించారని, ఇవి ఉద్దేశపూర్వకంగా పెట్టుబడిదారులకు అప్పగించడమేనని స్పష్టం చేశారు. ఇది క్రోనీ క్యాపిటలిజానికి నిదర్శనమని రాఘవులు విమర్శించారు.




"ఇది నా చివరి ఐసిసి టోర్నమెంట్ అయ్యే అవకాశం ఉంది. నా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రోటీస్ తరపున ఆడటమే. భవిష్యత్తులో లీగ్‌లను ఆడతానా లేదా మరో కాంట్రాక్ట్ వస్తుందా అన్నదానిపై స్పష్టత లేదు,"

## గాయం నుంచి వేగంగా కోలుకుంటున్న రోహిత్ శర్మ

### ప్రాక్టీస్ మొదలు పెట్టిన హిట్ మ్యాన్

ఇప్పటికే భారత్ సెమీ ఫైనల్ కు చేరిన వేళ.. వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ గాయంపై స్పష్టమైన అప్డేట్ వచ్చింది. తను గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నాడని, అతని గురించి కంగారు పడాల్సిన అవసరం లేదని టీమ్ మేనేజ్మెంట్ పేర్కొంది. ఆల్రెడీ ప్రాక్టీస్ మొదలు పెట్టిన హిట్ మ్యాన్, నెట్ లో శ్రమిస్తున్నాడని సహాయక కోచ్ ర్యాన్ టెన్ డస్కటే తెలిపాడు. తనకి గాయం నుంచి ఎలా కోలుకోవాలో తెలుసని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకున్నాడని వివరించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో వరుస విజయాలతో భారత్ తో పాటు న్యూజిలాండ్ గ్రూప్-ఏ నుంచి సెమీస్ కి చేరిన సంగతి తెలిసిందే. ఈ రెండు జట్ల మధ్య ఆదివారం కీలకమైన గ్రూప్ మ్యాచ్ జరుగుతుంది. కివీస్ తో జరిగే మ్యాచ్ లో రోహిత్ ఆడనుండటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్ లో విజేతగా నిలిచిన జట్టు గ్రూప్ టాపర్ గా నిలుస్తుంది. దీంతోనే సెమీస్ లో ఎవరితో ఎవరు పోటీపడాలనే విషయం స్పష్టత వస్తుంది. ఇక గ్రూపు బి నుంచి ఆస్ట్రేలియా సెమీస్ కు చేరగా, సౌతాఫ్రికా అదే దారిలో ఉంది. ఇంగ్లాండ్ తో మ్యాచ్ ఫలితం తర్వాత దీనిపై స్పష్టత వస్తుంది.





## సచిన్ రికార్డులపై కోహ్లీ కన్ను!!

టీమిండియా - న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే విరాట్ కోహ్లీ.. పాకిస్థాన్ పై సెంచరీ బాది ఫామ్ లో వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అతడు కివీస్ తో జరిగే మ్యాచ్ లో.. దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందుల్కర్ సాధించిన పలు రికార్డులను బ్రేక్ చేసే అవకాశం వచ్చింది. అవేంటంటే?కోహ్లీ న్యూజిలాండ్ తో జరగబోయే మ్యాచ్ 300వ వన్డే. ఇప్పటి వరకు 299 వన్డే మ్యాచులు 287 ఇన్నింగ్స్ ఆడాడు. 58.21 యావరేజ్ తో, 9.42 స్ట్రైక్ రేట్ తో 14,085 పరుగులు చేశాడు. అందులో 51 సెంచరీలు, 73 అర్ధ శతకాలు ఉన్నాయి. వన్డేల్లో న్యూజిలాండ్ పై అత్యధిక పరుగులు చేసిన టీమిండియా ఆటగాడిగా నిలుస్తాడు కోహ్లీ. ప్రస్తుతం సచిన్ తెందూల్కర్ కివీస్ పై 1750 పరుగులతో భారత్ తరపున అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్ పై అతడు 42 వన్డేల్లో ఐదు శతకాలు, ఎనిమిది అర్ధ శతకాలు బాదాడు. కోహ్లీ.. 31 వన్డేల్లో 6 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలతో 1645 రన్స్ సాధించాడు. కాబట్టి మరో 106 పరుగులు విరాట్ చేస్తే సచిన్ రికార్డ్ బ్రేక్ అవుతుంది. మొత్తంగా రికీ పాంటింగ్ 1971 పరుగులు, 51 మ్యాచ్‌లతో అగ్ర స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ మ్యాచ్‌లో మరో 85 పరుగులు సాధిస్తే న్యూజిలాండ్‌పై 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఐదో బ్యాటర్ గా నిలుస్తాడు కోహ్లీ. టీమిండియా తరపున సచిన్ తెందుల్కర్ (3,345) ఒక్కడే ఈ మార్క్ ను అందుకున్నాడు. ఓవరాల్ గా ఈ జాబితాలో రికీ పాంటింగ్ (3,145) టాప్ లో ఉన్నాడు. న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 55 మ్యాచ్‌లు ఆడాడు కోహ్లీ. 47.01 యావరేజ్ తో 2,915 పరుగులు సాధించాడు. ఇందులో తొమ్మిది శతకాలు, 15 అర్ధ శతకాలు ఉన్నాయి. కాగా, ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో గ్రూప్ ఏ నుంచి ఇప్పటికే న్యూజిలాండ్ - ఆసీస్ జట్లు సెమీస్ కు అర్హత సాధించాయి. తాజా మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టే గ్రూప్-ఎలో అగ్రస్థానాన్ని దక్కించుకుంటుంది.

## ఇదే నా చివరి టోర్నీ!

### రాస్సీ వాన్ డెర్ డస్సెన్ కీలక నిర్ణయం

2025 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ వ్యక్తిగత కారణాల వల్ల ఈ మెగాటోర్నమెంట్‌కు దూరంగా ఉండగా, దక్షిణాఫ్రికా కీలక బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ తన కెరీర్‌లో ఇదే చివరి ఐసిసి టోర్నమెంట్ కావొచ్చని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో కీలకమైన పోరుకు ముందు దక్షిణాఫ్రికా బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. "ఇది నా చివరి ఐసిసి టోర్నమెంట్ అయ్యే అవకాశం ఉంది. నా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రోటీస్ తరపున ఆడటమే. భవిష్యత్తులో లీగ్‌లను ఆడతానా లేదా మరో కాంట్రాక్ట్ వస్తుందా అన్నదానిపై స్పష్టత లేదు," అని డస్సెన్ పేర్కొన్నాడు. అలాగే, ప్రస్తుత టోర్నమెంట్‌లో యువ బ్యాటర్లు ట్రిస్టన్ స్టబ్స్, టోనీ డి జోర్జీ, మాథ్యూ బ్రీట్జ్కే అద్భుతంగా రాణించారని ప్రశంసించాడు. బ్రీట్జ్కే వన్డే అరంగేట్రంలో 150 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, ర్యాన్ రికెల్టన్ ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ చేసిన తొలి దక్షిణాఫ్రికా ఆటగాడిగా నిలిచాడు. దక్షిణాఫ్రికా నాకౌట్ రేసులో నిలవాలంటే ఇంగ్లాండ్‌పై విజయం సాధించాల్సి ఉంటుంది. ఓడితే, ఆస్ట్రేలియా-ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా ప్రాథమిక జట్టులో చోటు దక్కించుకున్న స్టార్క్, ఆ తర్వాత తుది జట్టులో కనిపించలేదు. దీనికి గల ప్రధాన కారణాన్ని వెల్లడించిన స్టార్క్, తన శరీర ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. "నా చీలమండ నొప్పి ఇబ్బంది పెడుతోంది. టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరియు వెస్టిండీస్ పర్యటనకు సిద్ధం కావాలనుకుంటున్నాను. కొంత ఐపీఎల్ క్రికెట్ కూడా ఉంది. కానీ నా ప్రాధాన్యత టెస్ట్ క్రికెట్. నా శరీరాన్ని పూర్తిగా సిద్ధం చేసుకోవడానికి ఇప్పుడు విశ్రాంతి అవసరం," అని స్టార్క్ వ్యాఖ్యానించాడు. ఆస్ట్రేలియా తమ తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై అద్భుత విజయాన్ని సాధించింది. స్పెన్సర్ జాన్సన్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్ వంటి యువ బౌలర్లు స్టార్క్ గైర్హాజరును ఎలాంటి ప్రభావం లేకుండా ఉంచారు. ఇక గ్రూప్ దశలో ఆఫ్ఘనిస్తాన్ తో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అవడంతో సెమిస్ కు చేరుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ సమరంలో ఆసీస్, దక్షిణాఫ్రికా జట్లు సుదీర్ఘ ప్రయాణాన్ని ఎదుర్కొంటున్నాయి. మిచెల్ స్టార్క్ విశ్రాంతి తీసుకుంటూ ఐపీఎల్‌లో రీఎంట్రీ ప్లాన్ చేయగా, రాస్సీ వాన్ డెర్ డస్సెన్ తన అంతర్జాతీయ భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తం చేశాడు. మరి, ఈ టోర్నమెంట్‌లో ఏ జట్టు మెరుగైన ప్రదర్శన ఇస్తుందో చూడాలి.

## మాథ్యూ షార్ట్ పై ఆస్ట్రేలియా ఆందోళన

### సెమీఫైనల్స్‌లో ఆడడంపై సందిగ్ధం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకుంది. ఫిబ్రవరి 28న ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనితో ఆస్ట్రేలియా ఒక పాయింట్ సాధించింది. గ్రూప్ బీ నుంచి నాలుగు పాయింట్లతో ఫైనల్-4లోకి ప్రవేశించిన తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. 2009 తర్వాత సెమీఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇంతలో 2013, 2017 ఈవెంట్లలో ఒక్క విజయం కూడా సాధించలేదు. 2009లో ఆస్ట్రేలియా సెమీఫైనల్స్‌కు చేరుకుని టైటిల్ గెలుచుకుంది. అంతకుముందు 2006 లో కూడా విజేతగా నిలిచింది. కానీ 2025 లో, ఫైనల్-4 మ్యాచ్ ముందు ఇబ్బందిని ఎదుర్కొంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మాట్లాడుతూ, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ మాథ్యూ షార్ట్ గాయపడ్డాడని వార్తలు వస్తున్నాయి. అతని శరీరంపై భాగంలో గాయాలయ్యాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షార్ట్ గాయపడ్డాడు. మార్చి 1న అతన్ని పరీక్షించి, అతను ఆడగలడా లేదా అనేది ఇంకా తేలలేదు. అయితే, సెమీ-ఫైనల్స్‌కు షార్ట్ ఫిట్‌గా ఉండటం కష్టమని ఆస్ట్రేలియా కెప్టెన్ అంగీకరించాడు. "అతను కష్టపడుతున్నాడని నేను అనుకుంటున్నాను" అంటూ అతను తెలిపాడు. అతను సరిగ్గా కదలలేకపోతున్నాడు. మ్యాచ్‌ల మధ్య చాలా తక్కువ అంతరం ఉన్నందున అతనికి కష్టం అవుతుందని నేను భావిస్తున్నాను. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షార్ట్ 15 బంతుల్లో 20 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. అతను ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్ సమయంలో కూడా బౌలింగ్ చేశాడు. 7 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అతను సెమీ-ఫైనల్స్‌లో ఆడలేకపోతే, ఆస్ట్రేలియా జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌ను ట్రావిస్ హెడ్‌తో కలిసి ఓపెనింగ్‌గా పంపవచ్చు. సెమీ-ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా ఎవరితో ఆడుతుందో ఇంకా నిర్ణయించలేదు. దీని కోసం అతను మార్చి 1న జరిగే ఇంగ్లాండ్ %-



% దక్షిణాఫ్రికా మ్యాచ్ కోసం వేచి ఉండాల్సి ఉంటుంది. దక్షిణాఫ్రికా గెలిస్తే, ఆస్ట్రేలియా రెండవ స్థానంలో ఉంటుంది. అప్పుడు అతను గ్రూప్ ఏ లోని అగ్రశ్రేణి జట్టుతో తలపడతాడు. దక్షిణాఫ్రికా ఊహించని విధంగా ఆఫ్ఘనిస్తాన్ చేతిలో భారీ తేడాతో ఓడిపోవడంతో ఆస్ట్రేలియా గ్రూప్ బిలో అగ్రస్థానంలో నిలిచింది. ఇటువంటి పరిస్థితిలో, గ్రూప్ ఏలో రెండవ స్థానంలో ఉన్న జట్టు ఆడుతుంది. మొదటి సెమీఫైనల్ మార్చి 4న దుబాయ్‌లో, రెండవది మార్చి 6న లాహోర్‌లో జరుగుతాయి.

## మొహమ్మద్ షమీకి విశ్రాంతి!!

### హర్షిత్ రాణాతో పాటు అర్షదీప్ సింగ్ ఇన్!

### కివీస్‌తో మ్యాచ్‌లో టీమ్ ఇండియాలో కీలక మార్పు

### దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమ్ ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ నేడు మార్చ్ 2 ఆదివారం దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లపై విజయంతో టేబుల్ టాపర్‌గా నిలిచిన భారత జట్టు కివీస్‌ను ఓడించి పూర్తి ఆధిక్యం ప్రదర్శించాలని చూస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇప్పటికే టీమ్ ఇండియా సెమీస్ చేరడంతో న్యూజిలాండ్‌తో జరిగే లీగ్ మ్యాచ్‌లో కొన్ని మార్పులకు సిద్ధమౌతోంది భారత జట్టు. ప్లేయింగ్ 11లో మార్పులు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మొన్నటి వరకు కండరాల పట్టేయడంతో ఫిట్‌నెస్ లేక ఇబ్బంది పడిన రోహిత్ శర్మ ఇప్పుడు పూర్తిగా రాటుదేలి ఫామ్‌లో వచ్చేశాడు. శుక్రవారం భారీగా ప్రాక్టీస్ చేశాడు. జ్వరంతో బాధపడుతున్న శుభమన్ గిల్ కూడా కోలుకున్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో సీనియర్ ఆటగాళ్లు కొందరికి విశ్రాంతి ఇచ్చి బెంచ్‌లో ఉన్న ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే ఆలోచన కన్పిస్తోంది. అదే జరిగితే టాప్ పేసర్ మొహమ్మద్ షమీకి విశ్రాంతి ఇవ్వవచ్చు. ఎందుకంటే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ షమి కాస్త ఫిట్‌నెస్ సమస్యతో ఉన్నట్టు కన్పించింది. అందుకే చివరి లీగ్ మ్యాచ్‌లో విశ్రాంతి కల్పిస్తే సెమీఫైనల్స్ మ్యాచ్‌కు పూర్తిగా కోలుకోవచ్చు. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో మొహమ్మద్ షమీ స్థానంలో మరో పేసర్ అర్షదీప్ సింగ్‌ను ఆడించవచ్చు. ప్రస్తుతం బెంచ్‌లో ఉన్న అర్షదీప్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. హర్షిత్ రాణాతో పాటు అర్షదీప్ సింగ్‌ను మ్యాచ్‌లో ఆడించే అవకాశాలున్నాయి. మార్చ్ 4న జరిగే సెమీఫైనల్‌కు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలంటే రేపటి మ్యాచ్‌లో కొన్ని మార్పులు తప్పవనే ఆలోచన ఉంది. అందుకే అర్షదీప్ సింగ్‌ను ఆడిస్తే మొహమ్మద్ షమీ సెమీస్ మ్యాచ్‌కు పూర్తిగా సిద్ధమౌతాడు. అదే సమయంలో ఎలాంటి మార్పులు లేకుండా అదే జట్టును కొనసాగించవచ్చని కూడా సమాచారం అందుతోంది.



రోహిత్ శర్మ, శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, మొహమ్మద్ షమీ లేదా అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

## మ్యాచ్‌కు వర్షం ముప్పు..?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇప్పటికే వరుణుడు మూడు మ్యాచ్‌లను మింగేసాడు. కీలకమైన ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా, పాకిస్థాన్-బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా-అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా, పాకిస్థాన్-బంగ్లాదేశ్ మ్యాచ్‌లు అయితే ఒక్క బంతి పడకుండానే తుడిచిపెట్టుకుపోయాయి. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కళ తప్పింది. ఆతిథ్య పాకిస్థాన్‌తో పాటు బ్రాడ్ కాస్టర్స్‌కు భారీ నష్టాలను తెచ్చి పెట్టింది. ఈ క్రమంలోనే భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందా? అనే భయం క్రికెట్ ప్రేక్షకుల్లో నెలకొంది. అయితే రద్దయిన మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్ వేదికగా జరగాల్సినవి. కానీ భారత్-న్యూజిలాండ్ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఉంది.



ఇక్కడ ఇప్పటి వరకు భారత్ రెండు మ్యాచ్‌లు ఆడి గెలిచింది. ఎలాంటి అంతరాయం కలగలేదు. ఆదివారం కూడా ఎలాంటి వర్షం ముప్పు లేదు. వాతావరణం కూడా సాధారణంగా ఉండనుంది. ఆక్యూ వెదర్ రిపోర్ట్ ప్రకారం గరిష్టంగా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవ్వనుంది. వాతావరణం చల్లగా ఉండటనుండటంతో డ్యూ ప్రభావం కూడా ఉండకపోవచ్చు. దాంతో టాస్ గెలిచే టీమ్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే ఛాన్స్ ఉంది. అయితే టీమిండియా గత రెండు మ్యాచ్‌ల్లో ముందుగా ఫీల్డింగ్ చేసే విజయం సాధించింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా టాస్ ఓడింది. దుబాయ్ పిచ్ నెమ్మదిగా ఉండనుంది. స్పిన్నర్లు కీలక పాత్ర పోషించనున్నారు. డ్యూ వస్తే మాత్రం ఛేజింగ్ టీమ్‌కు అనుకూలంగా మారుతోంది. మంచు ప్రభావం లేకుంటే మాత్రం పిచ్ బ్యాటింగ్‌కు కష్టంగా మారుతోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది వికెట్ల స్లోగా మారుతోంది. డ్యూ లేకుంటే టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకోనుంది.

## ఘోర ఓటమితో కెప్టెన్సీకి జోస్ బట్లర్ గుడ్ బై



**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోర పరాభవం ఎదుర్కొన్న అనంతరం ఇంగ్లండ్ జట్టులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ జోస్ బట్లర్ సారథ్య బాధ్యతల నుంచి వైదొలిగాడు. కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశాడు. గ్రూప్ దశలోనే జట్టు నిష్క్రమించడంతో ఇంగ్లండ్ ఆటగాళ్లతోపాటు ఆ దేశ క్రికెట్ అభిమానులు తీవ్ర నిరాశలో మునిగారు. ఈ నేపథ్యంలోనే బట్లర్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. రేపు కెప్టెన్‌గా బట్లర్ చివరి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఆడనున్నాడు.**

పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా 2022 జూన్‌లో జోస్ బట్లర్ ఇంగ్లండ్ సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ఇయాన్ మోర్గాన్ నుంచి బాధ్యతలు చేపట్టిన బట్లర్ 20022 టీ20 ప్రపంచకప్‌ను ఇంగ్లాండ్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే వన్డేల్లో మాత్రం బట్లర్ కెప్టెన్సీలో జట్టు ఘోర ప్రదర్శనను కనబర్చింది. బట్లర్ కెప్టెన్సీలో ఇంగ్లండ్ కేవలం 12 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి 22 మ్యాచ్‌ల్లో విఫలమైంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో కూడా ఆ దేశ జట్టు ఘోర ప్రదర్శన కనబర్చింది. ఏడో స్థానంలో నిలిచిన ఇంగ్లండ్ జట్టు సెమీస్ చేరకుండానే ఇంటికి వెళ్లింది. వన్డే ప్రపంచకప్ తర్వాత ఇంగ్లాండ్ జట్టు ఆడిన 17 వన్డేల్లో కేవలం నాలుగింట మాత్రమే విజయం సాధించడం చూస్తే బట్లర్ కెప్టెన్‌గా ఎంత విఫలమయ్యాడో అర్థమవుతోంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా జట్టు పేలవ ప్రదర్శన కనబర్చింది. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేసినా కూడా ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు పరాభవం తప్పలేదు. రెండో మ్యాచ్‌లో పసికూన అఫ్ఘానిస్థాన్ మ్యాచ్‌ను చేతుల్లో నుంచి లాగేసుకుంది. అఫ్ఘాన్ సంచలన విజయంతో ఇంగ్లండ్ జట్టుపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే జోస్ బట్లర్ కెప్టెన్సీని తప్పుబడుతున్నారు. కొన్నాళ్లుగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న బట్లర్ ఎట్టకేలకు సారథ్య బాధ్యతల నుంచి వైదొలిగాడు.

# 'అఖండ 2: తాండవం' హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న డైరెక్టర్ బోయపాటి శ్రీను

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్ ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి.

హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది.



# రీ ఎంట్రీకి సిద్ధం

90వ దశకంలో హీరోయిన్ రంభ పేరు ఎక్కువగా మార్మోగిపోయింది. తమిళం, తెలుగు, మలయాళం, హిందీ, కన్నడ ఇలా అన్ని భాషల్లో రంభ తన ముద్ర వేశారు. నటిగా రంభ కెరీర్‌లో మరుపురాని క్లాసిక్ చిత్రాలెన్నో ఉన్నాయి. గత కొన్నేళ్లుగా రంభ ఈ సినీ పరిశ్రమకు, నటనకు దూరంగా ఉంటూ వచ్చారు. ప్రస్తుతం రంభ రీ ఎంట్రీకి సిద్ధంగా ఉన్నారు.

రంభ గ్లామర్, నటన, ఆమె గ్రేస్ ఫుల్ స్టెప్పులకు అప్పటి ఆడియెన్స్ ఫిదా అయ్యేవారు. రంభ తన రీ ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. 'నా ఫస్ట్ ఛాయిస్ ఎప్పుడూ సినిమానే. ఇక ఇప్పుడు ఎలాంటి ఛాలెంజింగ్ రోల్స్ చేసేందుకు అయినా నేను సంసిద్ధంగా ఉన్నాను. ఇదే సరైన సమయం అని నేను భావిస్తున్నాను. కొత్త పాత్రలను ఎంచుకుని, మళ్లీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే సినిమాలతో రీ ఎంట్రీ ఇవ్వాలని ఎదురుచూస్తున్నాను' అని అన్నారు. ఇక అభిమానులు, ప్రేక్షకులు ఆమె రీ ఎంట్రీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి రంభ రీ ఎంట్రీ ఎలా ఉంటుందో.. ఎలాంటి చిత్రాలతో ఆడియెన్స్ ముందుకు వస్తుందో అని అంతా ఎదురుచూస్తున్నారు





# అంచనాలు పెంచేలా విష్ణు మంచు 'కన్నప్ప' నుంచి రెండో టీజర్ విడుదల

శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను ఆధారంగా చేసుకుని విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని ఒక్కో షాట్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విష్ణు చేసిన యాక్షన్ సీక్వెన్స్, శివపార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కనిపించిన తీరు.. టీజర్ చివర్లో రుద్రుడిగా ప్రభాస్ ఎంట్రీ.. ఆ క్లోజప్ షాట్స్‌కు అభిమానులతో పాటుగా, సినీ లవర్స్ అంతా ఫిదా అయ్యేలా ఉంది. ఈ రెండో టీజర్‌తో కన్నప్ప మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.

# 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్. మార్చి 7న గ్రాండ్ రిలీజ్



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్ విడుదలైంది. యూత్ ని కట్టిపడేసే కంటెంట్ తో వస్తున్న తాజా చిత్రం 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో. సత్య ఆర్ట్స్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సత్య కోమల్ నిర్మిస్తున్న 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రాన్ని శ్రీ హర్ష మన్నె దర్శకత్వం వహించారు. సౌండ్ మిక్సింగ్ విభాగంలో గ్రామీ అవార్డును అందుకున్న పీ.ఏ దీపక్ 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రానికి పనిచేయడం విశేషం. ఈ చిత్రం ట్రైలర్ విడుదల చేసిన రాఘవేంద్రరావు సినిమా కాస్ట్ అండ్ క్రూ ను అభినందించారు. నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉందని మెచ్చుకున్నారు. మార్చి 7న విడుదల అవుతున్న 14 డేస్ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరారు.

తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించిన అంకిత్ కొయ్య హీరోగా నటిస్తుండగా ఆయన సరసన శ్రియ కొంతం హీరోయిన్ గా నటిస్తున్నారు. సినిమా ఆద్యంతం యువతను ఆకట్టుకునేలా, లవ్, కామెడీ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. గర్ల్ ఫ్రెండ్ ను కలవడానికి వెళ్లిన కుర్రాడు అనుకోకుండా అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తే ఏంటి పరిస్థితి అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న కథ ఇది. అమ్మాయి వాళ్ల తల్లిదండ్రులకు, తాతాకు ఈ విషయాన్ని తెలియకుండా హీరోయిన్ ఎలాంటి పాట్లు పడింది అనేది చాలా ఆసక్తిగా ఉంది. వెన్నెల కిషోర్ పాత్ర కూడా చాలా కెమెడీగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ లో కనిపిస్తుంది. ఇక ఫుల్ సినిమాలో ఆయన కామెడీ ఏ రేంజ్ లో ఉంటుందో చూడాలి. శ్రియ కొంతం హీరోయిన్ గా నటిస్తున్నారు. తన స్క్రీన్ ప్రజెన్స్ చాలా బాగుంది. స్క్రీన్ పై చాలా గ్లామరస్ గా కనిపిస్తున్నారు. అంకిత్ కొయ్య, శ్రియ కొంతం లతో పాటు ఇంద్రజ, వెన్నెల కిషోర్, ప్రశాంత్ శర్మ తదితరులు నటిస్తున్నారు. దర్శకుడు పూరి జగన్నాథ్ అసోసియేట్ గా పనిచేసిన శ్రీ హర్ష మన్నె 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రంతో డెబ్యూ గా ఎంట్రీ ఇస్తున్నారు. శ్రీ హర్ష మన్నె అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి స్క్రిప్ట్ కోర్స్ పూర్తి చేశారు. మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే తపనతో సత్య కోమల్ ఖర్చుకు వెనకాడకుండా ఈ సినిమాను నిర్మించారు. ట్రైలర్ తో సినిమాపై మంచి అంచనాలు పెంచి మార్చిన 7న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉంది.

# మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఆది సాయికుమార్ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ షణ్ముఖ

తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంది. తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని



భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు షణ్ముగం సాప్పని మాట్లాడుతూ " ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది కనిపిస్తాడు. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అందరూ ఫ్యామిలీతో చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడ ానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది★ అన్నారు.

# చిత్రసీమలో నాకంటూ చిన్న స్థానం

- ఏర్పరచుకోవాలన్నది నా పెద్ద కోరిక!!
- "తకిట తదిమి తందాన"తో అరంగేట్రం
- చేసిన ఖమ్మం చిన్నది ప్రియ కొమ్మినేని




**చిన్నప్పటినుంచి సినిమాలంటే చెప్పలేనంత పిచ్చి. స్కూల్, కాలేజ్ కల్చరల్ ప్రోగ్రామ్స్ లో చాలా యాక్టివ్ గా ఉండేదాన్ని. "తకిట తదిమి తందాన" వంటి మంచి సినిమాతో ఎంట్రీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది" అంటోంది అచ్చ తెలుగమ్మాయి ప్రియ కొమ్మినేని. టాప్ హీరోయిన్ అయ్యేందుకు అవసరమైన లక్షణాలన్నీ పుష్కలంగా కలిగిన ఈ "ఖమ్మం బ్యూటీ క్వీన్" ఇంజినీరింగ్ చేసి, కొన్నాళ్ళు ఉద్యోగం చేస్తూనే, సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు చేసి, హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది!!**

"తకిట తదిమి తందాన" చూసినవాళ్ళంతా... హీరోయిన్ గా ఉజ్వల భవిష్యత్ ఉందని ప్రశంసలు కురిపిస్తుండడంతో... పూర్తి స్థాయిలో కెరీర్ పై ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయిపోయింది. "తకిట తదిమి తందాన" నిర్మాత చందన్, దర్శకుడు రాజ్ లోహిత్ లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చెబుతున్న ప్రియ... ఈ చిత్రానికి లభిస్తున్న స్పందన తనను ఉక్కిరిబిక్కిరి చేస్తోందని చెబుతోంది!!

# "దిల్ రూబా" సినిమా నుంచి 'కన్నా నీ..' లిరికల్ సాంగ్ రిలీజ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ 'కన్నా నీ..' రిలీజ్ చేశారు.

'కన్నా నీ..' పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'కన్నా నీ..' పాట ఎలా ఉందో చూస్తే – ' కన్నా నీ ప్రేమ సంద్రమే, నేను నీ తీరమే, కన్నా నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే, అలలుగా తాకగానే, కరిగిపోనా నీలో, ప్రళయమై తాండవిస్తే, అలజడే నాలో ..' అంటూ గుండె లయనే అక్షరాలుగా మార్చిన లవ్ వైబ్రేషన్ తో సాగుతుందీ పాట.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756